

www.bharathasakthi.com

# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Warangal, Kurnool, Vijayawada, Kadapa, Hyderabad,Guntur, Khammam

సంపుటి: 13 సంచిక: 53 వరంగల్, శనివారం, 19 జులై 2025 పేజీలు: 8 వెల: 1.00




## రూ.30 వేల కోట్ల విలువైన స్థలాలను పరిరక్షించాం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్: తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా(%ఎఎంతీు%) కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.

ఏడాదిలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం..

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.

ఒవైసీ కళాశాలపైనే పదేపదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు..

ఆక్రమణలను నివారించడంతో పాటు.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా. హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు.

సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదు" అని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

## అక్కున చేర్చుకున్న పాలమూరుకు కేసీఆర్ చేసిందేమిటి?: సీఎం రేవంత్‌రెడ్డి




కొల్లాపూర్: తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి (విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

"పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి?శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి.

భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం





%హైదరాబాద్: నగరంలో భారీ వర్షం కురిసింది. ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. మియాపూర్, కూకట్‌పల్లి, ప్రగతినగర్, మూసాపేట, అమీర్‌పేట, బేగంపేట, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠి, చాదర్‌ఘాట్, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వర్షం కురిసింది.

సికింద్రాబాద్, అల్వాల్, తిరుమలగిరి, బోయిన్, మారేడ్‌పల్లి, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, ఉప్పల్, నాచారం, మల్లాపూర్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, అశోక్‌నగర్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, చిక్కడపల్లి, హిమాయత్‌నగర్‌లో వర్షం పడింది. మణికొండ, రాజేంద్రనగర్, అత్తాపూర్, గండిపేట్, నార్సింగి, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. పలుచోట్ల వర్షపునీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకు ట్రాఫిక్ జామ్

ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. యూసఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్నిచోట్ల మ్యాన్‌హోళ్లు తెరుచుకున్నాయి. నాచారం భవానీనగర్‌లో మోకాలి లోతు వరద నీరు ప్రవహిస్తోంది.

జీహెచ్‌ఎంసీ పరిధిలో రాత్రి వరకు భారీ వర్షం

జీహెచ్‌ఎంసీ పరిధిలో రాత్రి వరకు భారీ వర్షం కొనసాగే అవకాశముందని వాతావరణశాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

## నేను లోకేశ్‌ను కలవలేదు.. ఒకవేళ కలిస్తే తప్పేంటి?: కేటీఆర్

%ఖమ్మం: తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ( ) అన్నారు.



ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయెూ బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

"దుబాయ్‌లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్‌రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్తా చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్‌ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్‌రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం.

నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్‌రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గానివ్‌ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్‌తో ఫుట్‌బాల్ ఆడటం ఖాయం" అని కేటీఆర్ అన్నారు.

## ఆదిభట్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురి మృతి

%హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. ఈరోజు తెల్లవారుజామున 3గంటల సమయంలో లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు చనిపోయారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కారులో



చిక్కుకుపోయిన మృతదేహాలను బయటకు తీశారు. మృతులను మాలోత్ చందులాల్ (29), గుగులోత్ జనార్దన్ (50), కావలి బాలరాజు (40), జాడ కృష్ణ, దాసరి భాస్కరరావుగా గుర్తించారు.

భారత శక్తి

## గల్ఫ్ దేశాలలో ఘోష

పుట్టిన ఊరుతో మట్టి సంబంధం ఉంటుంది. పెరిగిన వాతావరణంలో అన్యోన్యత ఉంటుంది.. చుట్టుపక్కల వారితో అనుబంధం ఉంటుంది. ఇవన్నీ తెంచుకోవడం అంటే ఊపిరిని వదిలినట్టే.. మనదేశమే కాదు.. ఏ దేశాల్లో ఉన్న వారైనా సరే అంత సులువుగా ఈ బంధాలను వదులుకోలేరు.. అది అంత సులభం కూడా కాదు..ఉన్నత చదువులు చదివినప్పటికీ.. సరైన ఉద్యోగాలు రాక.. ఉద్యోగాల వల్ల వచ్చే వేతనాలు సరిపోక.. కుటుంబ అవసరాలు పెరిగిపోయి.. ఖర్చులు విపరీతం కావడంతో మనదేశంలో కేరళ రాష్ట్రానికి చెందిన కొందరు ఉద్యోగం కోసం.. మెరుగైన జీవితం కోసం.. సామాజికంగా హోదా కోసం.. గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. కొందరైతే ఆఫ్రికా వంటి ఖండాలకు కూడా వెళ్తున్నారు.. మనదేశంలో గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి కోసం ప్రత్యేకంగా ఒక కేంద్రం ఉందంటే అది కేరళ రాష్ట్రంలో మాత్రమే..కేరళ రాష్ట్రానికి చెందిన సినిమాలు మన దేశంతో సమాంతరంగా గల్ఫ్ దేశాలలో విడుదలవుతాయి.. మోహన్ లాల్, మమ్ముట్టి వంటి మలయాళ అగ్ర కథానాయకులు నుంచి మొదలు పెడితే చిన్న స్థాయి నటుల వరకు తమ సినిమాల ప్రమోషన్ల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లడం పరిపాటి. పైగా గల్ఫ్ దేశాలలో మలయాళీలు ఏకంగా సంఘాలు కూడా కొనసాగిస్తున్నారు. అక్కడ ఆలయాలు కూడా నిర్మిస్తున్నారు. ఇదంతా నాణేనికి ఒక కోణం మాత్రమే. మరో కోణంలో నిమిష లాంటి ఘటనలు కనిపిస్తూనే ఉంటాయి. అరదుగా మాత్రమే ఇటువంటి దారుణాలలో చిక్కుకున్నవారు బయటపడతారు. మిగతా మంది అక్కడ చట్టాలకు బలవుతుంటారు..కేరళ నుంచి ఎక్కువగా నర్సింగ్, నిర్మాణరంగం లో పనిచేయడానికి వెళుతుంటారు.. గల్ఫ్ దేశాలలో చట్టాలు చాలా విచిత్రంగా ఉంటాయి. అదే సమయంలో కఠినంగా కూడా ఉంటాయి. మన ప్రమేయం లేకపోయినప్పటికీ ఏదైనా జరిగితే దోషులుగా చిత్రీకరిస్తారు. పైగా అక్కడ మనకంటూ ఎవరూ ఉండకపోవడం వల్ల బాధను వినేవాడు ఉండడు.. అక్కడ న్యాయస్థానాలు కూడా పోలీసులు చెప్పింది గుడ్డిగా వింటాయి. మరో మాటకు తావు లేకుండా మరణశిక్షనే విధిస్తుంటాయి. ఇండియన్స్ అంటే అక్కడివారికి ఉండే చులకన భావం కూడా ఒక కారణం. అందువల్లే గల్ఫ్ దేశాలలో మనవాళ్లు చాలా ఇబ్బందికరమైన జీవితాన్ని గడుపుతుంటారు.అంత ఇబ్బందులు పడుకుంటూ అక్కడ ఉండడానికి ప్రధాన కారణం.. మన వాళ్ళ ఆర్థిక పరిస్థితులు స్వదేశంలో బాగో లేకపోవడమే.. పైగా అక్కడి కరెన్సీ కి విలువ ఎక్కువగా ఉంటుంది. స్వదేశంలో ఆర్థిక కష్టాలు.. కుటుంబ నిర్వహణ.. సామాజిక హోదా.. ఆర్థిక స్థిరత్వాన్ని సంపాదించడం.. ఇలాంటి అనేక కారణాలతో చాలామంది గల్ఫ్ దేశాలకు వెళుతుంటారు.. అక్కడ కరెన్సీకి విలువ అధికంగా ఉండడం.. ఉపాధి అవకాశాలు మెండుగా ఉండడం వల్ల కేరళ వాసులు గల్ఫ్ దేశాలకు ప్రయాణం సాగిస్తుంటారు.గల్ఫ్ దేశాలలో చెప్పుకున్నంత స్థాయిలో అవకాశాలు ఉండవు. అక్కడ నిబంధనలు, చట్టాలు అత్యంత దారుణంగా ఉంటాయి. అక్కడ ప్రభుత్వాలు వేసే శిక్షలు కూడా అదే స్థాయిలో ఉంటాయి.. మన ప్రమేయం లేకుండా జరిగిన ప్రమాదాలైనప్పటికీ దోషులుగానే చిత్రీకరిస్తారు. భారత దౌత్య విభాగం రంగ ప్రవేశం చేసేదాకా బయట ప్రపంచానికి ఈ విషయాలను చెప్పరు. పైగా జైళ్లల్లో అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంటారు.. ఇవన్నీ కూడా నగటు భారతీయులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుంటాయి.. అన్ని ఇబ్బందులు పడుతూ కూడా మన వాళ్లు అక్కడ ఉండడానికి ప్రధాన కారణం సమస్యలే.ఇండియాలో అంతగా అవకాశాలు లేకపోవడం.. ఉన్న అవకాశాలలో వేతనాలు తక్కువగా ఉండడం.. కుటుంబ అవసరాలు విపరీతంగా ఉండడం.. ఇవన్నీ కూడా భారతీయులను గల్ఫ్ దేశాల నుంచి తిరిగి రానివ్వకుండా చేస్తున్నాయి.. నిమిష ప్రియ లాంటి ఉదంతాలు వెలుగులోకి వచ్చినప్పటికీ అరదుగా మాత్రమే ఉన్నత స్థాయిలో స్పందనలు ఉంటున్నాయి. అది కూడా అంతగా పరిష్కార మార్గాన్ని చూపడం లేదు.నిమిష ప్రియ ఉదంతాన్నే పరిశీలనకు తీసుకుంటే.. క్షమా ధనాన్ని ఇస్తామని చెప్పినప్పటికీ బాధిత కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదు. మరణ శిక్షణ విధించాలని పట్టుబడుతున్నారు. వాస్తవానికి నిమిష ప్రియ తాను వెళ్లిన దేశంలో క్లినిక్ ఏర్పాటు చేసింది. దాని భాగస్వామ్య వ్యవహరించిన యెమెన్ దేశపు వ్యక్తి ఆమెను ఇబ్బంది పెట్టసాగాడు. గత్యంతరం లేక ఆమె మత్తు ఇంజక్షన్ వేసి అతడి నుంచి తప్పించుకుంది. ఒకవేళ ఆమె గనుక ఆ చర్యకు పాల్పడకపోతే ఏమి ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఆమె తన స్వీయ రక్షణా ర్థం చేసిన పనిని అక్కడి ప్రభుత్వం తప్పుగా భావిస్తోంది. పోలీసులు కూడా ఆమెను నిర్బంధంలోకి తీసుకొని దోషిగా చిత్రీకరించారు.. అక్కడి కోర్టు కూడా ఆమెకు మరణ దండన విధించింది.వాస్తవానికి గల్ఫ్ దేశాలలో చట్టాలు అక్కడి ప్రజలకు అనుకూలంగా ఉంటాయి. అక్కడ వారు తప్పు చేసినప్పటికీ రక్షించడానికి అనేక వ్యవస్థలు అండగా ఉంటాయి.యెమెన్‌లో భారతీయ నర్సు నిమిష ప్రియ మరణ శిక్ష వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన తర్వాత.. 94 ఏళ్ల మతగురువు, గ్రాండ్ ముఫ్తీ ఏ.పీ అబూబకర్ ముస్లియార్ గురించి మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.యెమెన్‌కు చెందిన తలాల్ అబ్దో మహదీ హత్య కేసులో నిమిష ప్రియకు మరణ శిక్ష పడింది. ఈ శిక్ష నుంచి నిమిష ప్రియను కాపాడాలంటే.. మహదీ కుటుంబం ఇచ్చే క్షమాభిక్షే అత్యంత కీలకం.కేరళలో అత్యంత గౌరవప్రదమైన, పలుకుబడి ఉన్న ముస్లిం మతనాయకుడు అబూబకర్ ముస్లియార్ నిమిష ప్రియ కేసు గురించి జులై 14న యెమెన్‌లోని కొందరు షేక్‌లతో మాట్లాడినట్లు నిమిష ప్రియను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న సేవ్ నిమిష ప్రియ ఇంటర్ యాక్షన్ కౌన్సిల్ క్యాంపెయిన్ తెలిపింది." సేవ్ నిమిష ప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్ సభ్యులు గ్రాండ్ ముఫ్తీని కలిసి మాట్లాడారు. ఆ తర్వాత, ఆయన యెమెన్‌లోని కొందరు పలుకబడి గల షేక్‌లతో మాట్లాడారు." అని యాక్షన్ కౌన్సిల్ సభ్యుడు, సుప్రీంకోర్టు న్యాయవాది సుభాష్ చంద్ర బీబీసీకి చెప్పారు.

# అమరావతి రోడ్డులో హైటెక్ సిటీ

అమరావతి, జూలై 18,

ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కోసం టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ కీలక సిఫార్సులు చేసింది. అమరావతి రింగ్ రోడ్డులో హైటెక్ సిటీ ఏర్పాటు చేయాలని, కృత్రిమ మేధ, సెమీ కండక్టర్ల వంటి అత్యాధునిక పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచించింది. విశాఖ, అనంతపురం, తిరుపతిలో ఐటీ పార్కులు, మెడిసిటీలను అభివృద్ధి చేయాలని పేర్కొంది. ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, టూరిజం రంగాలపై దృష్టి సారించాలని తెలిపింది. పెట్టుబడులకు రాష్ట్రంలో అనేక అవకాశాలున్నాయని టాస్క్ ఫోర్స్ అభిప్రాయపడింది.ఆంధ్రప్రదేశ్‌లో కూడా హైటెక్ సిటీ ఏర్పాటు అంశంపై మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047' లక్ష్యసాధన కోసం దేశంలో అగ్రశ్రేణి పారిశ్రామిక దిగ్గజాలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కోసం ఒక టాస్క్‌ఫోర్స్ కొన్ని సిఫార్సులు చేసింది. అమరావతి రింగ్ రోడ్డులో హైటెక్ సిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. కృత్రిమ మేధ (ఏఐ), సెమీ కండక్టర్ల వంటి అత్యాధునిక పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచనలు చేసింది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ ఈ నివేదికను రూపొందించగా.. ఢిల్లీలో విడుదల చేశారు. టాస్క్‌ఫోర్స్ 360 పేజీల నివేదికను తయారు చేసింది.ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, డ్రోన్స్ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపింది. తిరుపతి జిల్లాలోని 'శ్రీ సిటీ' తరహాలో ఇతర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేయాలని సూచించింది. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో ఐటీ పార్కులు ఏర్పాటు చేయాలని పేర్కొంది. పరిశోధన సంస్థలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని సిఫారసు చేసింది. అమరావతి చుట్టుపక్కల మెడిసిటీని అభివృద్ధి చేయాలని కూడా తెలిపింది. రాష్ట్రంలోని జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచనలు చేసింది. విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి వంటి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం వంటి రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ అంటే ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాలు తయారు చేసే పరిశ్రమలు.. వీటితో పాటు బ్లూ ఎకానమీ, రోబోటిక్స్, లైఫ్ సైన్సెస్, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్, ఏఐ వంటి వాటిపై కూడా దృష్టి పెట్టాల్సి ఉంటుందని సూచనలు చేశారు. థీమ్ ఆధారిత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం.. నైపుణ్యాభివృద్ధి కూడా అవసరమన్నారు. పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలంటున్నారు. చంద్రబాబు ప్రతిపాదించిన పీ4 విధానం రాష్ట్ర అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందని.. ఇలాంటి మంచి ఆలోచనలను రాష్ట్రం వెంటనే తీసుకోవాల్నారు.'ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ (ఏఎంటీజెడ్) ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి. లైఫ్‌సైన్సెస్, టెక్నాలజీ రంగాల్లో మంచి అవకాశాలను అందుకోవడానికి ప్రపంచ స్థాయి సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలి. సెమీకండక్టర్లు, ఫ్యాబ్స్, డిస్‌ప్లే యూనిట్‌లు, ఎనర్జీ స్టోరేజ్, సోలార్ సెల్స్ వంటి ఆధునిక ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ పరిశ్రమలను నెలకొల్పడంపై శ్రద్ధ పెట్టాలి. అప్పులు అభివృద్ధికి అడ్డు రాకుండా చూసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనేక అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, జీవశాస్త్ర సాంకేతికత, లాజిస్టిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్, నీలి ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టవచ్చు' అంటున్నారు. మరి ఏపీ ప్రభుత్వం హైటెక్ సిటీ ఏర్పాటు సూచనపై ఎలా స్పందిస్తుందన్నది చూడాలి.

# గ్రీన్ సిగ్నల్ కోసం వెయిటింగ్

విజయవాడ, జూలై 18,

తెలుగుదేశం పార్టీ ఫుల్లు ప్యాకప్ అయింది. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 175 నియోజకవర్గాల స్థానంలో 225 నియోజకవర్గాలకు చేరుకుంటాయి. అంటే దాదాపు యాభై నియోజకవర్గాలు పెరుగుతాయి. కానీ తెలుగుదేశం పార్టీని చూస్తే హౌస్ ఫుల్ అయింది. సైకిల్ ఎక్కినా ప్రయోజనం లేదు. ఇప్పటికే ఓడిపోయి కొందరు.. టిక్కెట్ రాక మరికొందరు వచ్చే ఎన్నికల్లోనైనా నియోజకవర్గాల సంఖ్య పెరగడంతో తమకు టిక్కెట్ దక్కుతుందేమోనన్న ఆశతో ఉన్నారు. దీనికి తోడు తెలుగుదేశం పార్టీలో కొత్త తరం వచ్చేస్తుంది. అంతేకాకుండా అనేక సమీకరణాలను తీసుకుని చంద్రబాబు టిక్కెట్ ఇచ్చే వీలుంది. చివర వరకూ టిక్కెట్ దక్కడం కష్టమే.. గత ఎన్నికల్లో సీనియర్ నేతలకు కూడా టిక్కెట్లు దక్కలేదు. దేవినేని ఉమ, జవహర్ లాంటి వాళ్లకే టిక్కెట్లు దక్కలేదు. ఇక్కడ కేవలం విధేయత మాత్రమే కారణం కాదన్నది తెలుగుదేశం పార్టీ నేతలకు అర్థమయింది. అక్కడ చివరి నిమిషంలో ఆర్థికంగా బలమైన వారు, ఎన్ఆర్ఐలు, సామాజికవర్గాల సమీకరణాలతో టిక్కెట్లు సొంతం చేసుకుంటారని గత ఎన్నికల సమయంలోనే స్పష్టమయింది. దీంతో జనసేన అయితే తమకు సేఫ్ ప్లేస్ అని చాలా మంది నమ్ముతున్నారట. ఎక్కువ మంది టీడీపీ, బీజేపీ నేతలు ఇప్పుడు జనసేన వైపు చూస్తున్నారట. వైసీపీ నేతలు ఎలాగూ చూస్తారు. కానీ కూటమి పార్టీలోని మిత్రపక్షాల నేతలే జనసేన వైపు చూస్తున్నారని సమాచారం. జనసేన పార్టీ అయితే రెండు అడ్వాంటేజీలున్నాయి. ఒకటి ఖచ్చితంగా తాము కోరుకున్న చోట టిక్కెట్ దక్కుతుంది. అక్కడ టీడీపీ నుంచి బలమైన నేత ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా టిక్కెట్ పొందే వీలుందని అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా సీట్లు దక్కకపోయిన తాము ఈసారి ఆ ఛాన్స్ మిస్ చేయదల్చుకోలేదు. అందుకే ఇప్పటికే కొందరు టీడీపీ నేతలు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు టచ్ లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎన్నికల్లో చివరి నిమిషంలో టీడీపీ నుంచి వెళ్లి భీమవరం టిక్కెట్ సాధించుకున్న పులపర్తి రామాంజనేయులు ఎమ్మెల్యేగా గెలిచారు. అలాగే అనపర్తి నియోజకవర్గం నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆ నియోజకవర్గం బీజేపీకి కేటాయించడంతో అందులో చేరి ఎమ్మెల్యే అయిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. అవనిగడ్డ నుంచి బుద్ధాప్రసాద్ కూడా చివరి నిమిషంలో టీడీపీ నుంచి జనసేనలో చేరి టిక్కెట్ తెచ్చుకున్నారు. అందుకే ఇప్పటి నుంచే జనసేన పార్టీలో చేరేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారని తెలిసింది. కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన ఇద్దరు కమ్మ సామాజికవర్గం నేతలతో పాటు రాయలసీమలోని రెడ్డి సామాజికవర్గం నేతలతో పాటు ఉత్తరాంధ్రకు చెందని టీడీపీ సీనియర్ నేతలు ఇద్దరు జనసేనలో చేరేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని తెలిసింది. వీరంతా టీడీపీకి సంబందించిన సీనియర్ నేతలే కావడం విశేషం. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ దక్కుతుందో లేదో? తెలియక ముందే ఇప్పుడే చేరి ఆ నియోజకవర్గాన్ని ఫిక్స్ చేసుకుంటే మంచిదన్న ఆలోచనలో ఉన్నారు. మొత్తం మీద రానున్న కాలంలో జనసేన పార్టీలోకి నేతల తాకిడి పెరిగే అవకాశముంది. అయితే పవన్ కల్యాణ్ ఏ మేరకు వారి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్నది చూడాల్సి ఉంది.

# మంత్రుల పనితీరుపై అసంతృప్తి...

విజయవాడ, జూలై 18,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల చేసిన హెచ్చరికలు మంత్రులపైన బాగానే పనిచేస్తున్నట్లు కనిపిస్తుంది. మంత్రులు యాక్టివ్ అయ్యారు. ఇటీవల జరిగిన మంత్రి వర్గ




సమావేశంలో మంత్రులు యాక్టివ్ గా లేకపోతే కొత్త వారు వస్తారని చేసిన హెచ్చరికలతో అమాత్యులు పరుగులు పెడుతున్నారు. మొన్నటి వరకూ అనావృష్టి ఇప్పుడు అతి వృష్టిలా మారిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. విపక్షాలు చేసే విమర్శలకు సరైన సమాధానం చెప్పడం లేదని, కౌంటర్ ఇవ్వడానికి కూడా సమయం లేదా? అని మంత్రులను చంద్రబాబు ప్రశ్నించడంతో ఇక వేగంగా రియాక్ట్ అవుతున్నారు అమాత్యులు. చంద్రబాబు హెచ్చరికలతో తమ పదవి ఎక్కడ ఊడుతుందేమోనన్న భయం వారిని పరుగులు పెట్టిస్తుంది. జగన్ మీడియా సమావేశం తర్వాత... నిన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ అలా మీడియా సమావేశం పెట్టి ప్రభుత్వంపై విమర్శలు, హామీలు అమలు చేయలేదని, అధికారులకు, చంద్రబాబు వార్నింగ్ లు ఇస్తూ చేయడంపై వెనువెంటనే మంత్రులు రియాక్ట్ అయ్యారు. పోటీ పడి మరీ మీడియా సమావేశాలు పెట్టి జగన్ ను ఒక ఆటాడుకున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు దాదాపు మంత్రులు ఎక్కడ పర్యటనలో ఉన్నప్పటికీ కొందరు హడావిడిగా అమరావతికి వచ్చి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశాలు పెడితే మరికొందరు తమ జిల్లా కేంద్రం నుంచి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ విమర్శలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇందుకోసం జగన్ మీడియా సమావేశాన్ని మొత్తం చూసి అందులో ప్రభుత్వంపైనా, చంద్రబాబుపైన చేసిన విమర్శలను ఖండించార. అయితే మంత్రుల విషయంలో ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిన చంద్రబాబు వారికి ఉద్వాసన తప్పదని మాత్రం పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలో అత్యధిక మంది గెలవడంతో అందరికీ అవకాశం ఇవ్వాల్సి ఉంటుందని, అందులో భాగంగా ఖచ్చితంగా మంత్రివర్గ విస్తరణ జరుపుతారని అంటున్నారు. అయితే అది ఎప్పుడనేది ఇప్పుడు చెప్పలేకపోయినా రెండేళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేస్తారా? లేదా ముందుగానే చేపడతారా? అన్నది మాత్రం తెలియక అమాత్యులు ఆందోళనలోనే ఉన్నారు. మూడు రోజుల క్రితం చంద్రబాబు రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను కలిశారు. మర్యాదపూర్వకంగానే గవర్నర్ ను కలిసినా విస్తరణకు సంబంధించి అన్న అనుమానంతో మంత్రులు ఒకింత ఆందోళనకు గురయ్యారని తెలిసింది. కేవలం ప్రతిపక్ష పార్టీ విమర్శలకు మాత్రమే కౌంటర్ ఇచ్చి ఊరుకుంటే సరిపోదంటున్నారు. మంత్రుల బాధ్యతలు చాలా ఉన్నాయి. శాఖలపై పట్టు సంపాదించుకోవడంతో పాటు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ తమ శాఖకు సంబంధించిన నిధులు ఏమేం ఖర్చు పెట్టారు? ప్రభుత్వం ఇప్పటి వరకూ ఏడాది కాలంలో చేసిన మంచిపనులు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను కూడా వివరించాలి. దీనికి తోడు ముఖ్యమైనది కార్యర్తలను కలుపుకుని పోవడంతో పాటు తమకు కేటాయించిన జిల్లాల్లో కూటమి పార్టీలు, తెలుగుదేశం పార్టీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించడంలో విఫలమవ్వడాన్ని కూడా చంద్రబాబు పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశాలున్నాయంటున్నారు. అందుకే మంత్రులు కేవలం కౌంటర్లు మాత్రమే కాదు...కాంట్రావర్సీ లు లేకుండా చేయడంలో కూడా సత్తా చూపాల్సి ఉంటుందట.

===============

## వానాకాలంలోనూ... ఎండకాలం రేట్లేనా

కాకినాడ, జూలై 18, (

మండే ఎండాకాలం.. నెత్తిన సుర్రుమనిపిస్తున్న సూరీడు.. ఒంట్లో నుంచి నీరు అలా ఆవిరైపోతుంటే, మనకు ఠపీమని గుర్తొచ్చేది.. కొబ్బరి బోండాం. అదే కొన్ని ప్రాంతాల్లో టెంకాయలు అంటుంటారు. అందుకే సాధారణంగా ఎండాకాలంలో కొబ్బరి బోండాల రేట్లు కొండెక్కి కూర్చుంటాయి. అయితే ఎండాకాలం పూర్తైంది. వానాకాలం వచ్చేసింది.. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కొబ్బరి బోండాల ధరలు కొండ దిగనంటున్నాయి. ఇప్పటికే అలాగే రేట్లు కొనసాగుతున్నాయి. వేడితో కూడిన వాతావరణ పరిస్థితులు, అలాగే కొబ్బరి బోండాల డిమాండ్, సరఫరా మధ్య ఉన్న తేడాతో ఏపీలోని పలుచోట్ల టెంకాయల ధరలు ఎక్కువగా ఉన్నాయని వ్యాపారులు చెప్తున్నారు. మరీ ముఖ్యంగా ఉత్తర కోస్తా ప్రాంతాల్లో కొబ్బరి బోండాల రేట్లు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతాలలో కొబ్బరికాయ రూ.50 నుంచి రూ.60 వరకూ పలుకుతోంది.విశాఖపట్నానికి కొబ్బరి బోండాలు శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా నుంచి ఎక్కువగా వస్తుంటాయి. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతంలో 1.5 లక్షలకు పైగా కొబ్బరి రైతులు, కార్మికులు, వ్యాపారులు కొబ్బరి సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ ప్రాంతం నుంచి ఉత్తర కోస్తాంధ్రలోని వివిధ ప్రాంతాలకు, అలాగే ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు కొబ్బరి బోండాలు సరఫరా అవుతుంటాయి. అయితే, ఇటీవలి సీజన్లలో వ్యాధుల కారణంగా కొబ్బరి బోండాల దిగుబడి తగ్గింది. దీంతో లేత కొబ్బరికి డిమాండ్ పెరిగింది. ఉత్పత్తి తగ్గడం డిమాండ్ పెరగటంతో కొబ్బరి రేట్లు పెరుగుతున్నాయి. మరోవైపు గత కొన్ని వారాలుగా రైతుల నుంచి డీలర్లకు కొబ్బరి బోండాల సరఫరా తగ్గిందని.. దీంతో తమకు కూడా కొబ్బరి బోండాలు తక్కువగా వస్తున్నాయని వ్యాపారులు చెప్తున్నారు. దీంతో రేట్లు పెరిగాయని.. లీటర్ కొబ్బరి నీటిని రూ. 150కి అమ్ముతున్నట్లు వ్యాపారులు చెప్తున్నారు.మరోవైపు తెగుళ్ల దాడుల కారణంగా ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో కొబ్బరి దిగుబడి.. 30 నుంచి 40 శాతం వరకూ తగ్గిందని రైతులు చెప్తున్నారు. గతేడాదితో పోలిస్తే లేత కొబ్బరికాయలే కాకుండా, సాధారణ కొబ్బరికాయలు, కొబ్బరి నూనె ధరలు కూడా 100 శాతం నుంచి 200 శాతం పెరిగాయని చెప్తున్నారు. అయితే వచ్చే మూడు నెలల్లో కొబ్బరి నూనె ధరలు తగ్గుముఖం పడతాయని వివరిస్తున్నారు. అయితే ఎండాకాలంలో కొబ్బరి బోండాలు, కొబ్బరి నీళ్ల ధరలు ఎక్కువగా ఉండటం సహజమే కానీ.. జూలై నెలలోనూ ఈ రేట్లు ఏమిటని సగటు మధ్య తరగతి జీవి వాపోతున్నాడు.

## చిత్తూరు అభివృద్ధి మంత్రం...

తిరుపతి, జూలై 18,

చిత్తూరు జిల్లారాజకీయ ముఖచిత్రం ఏంటి? ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాక్టివ్ గా ఉండడానికి కారణం ఏంటి? మంచి విజయం సాధించిన టిడిపి కూటమి తన మార్కు చూపించడం లేదు ఎందుకు? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి రోజా వంటి వారు యాక్టివ్ గా ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవసరమైన ప్రతిసారి వారు బయటకు వస్తున్నారు. గట్టిగానే వాయిస్ వినిపిస్తున్నారు. అయితే వారిని నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. అయితే చిత్తూరు జిల్లా నాయకుల తీరు ప్రత్యేకం. వారు జగన్మోహన్ రెడ్డికి హార్డ్ కోర్ ఫ్యాన్స్. అందుకే అంతగా యాక్టివ్ గా ఉంటున్నారు.గత ఎన్నికల ఫలితాల తర్వాత చాలా జిల్లాల్లో వైయస్సార్ కాంగ్రెస్ వాయిస్ వినిపించడం లేదు. శ్రీకాకుళం,,విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, ప్రకాశం, నెల్లూరు వంటి జిల్లాల్లో పూర్తిగా వైసిపి నేతలు సైలెంట్ అయ్యారు. బయటకు కూడా రావడం లేదు. కానీ చిత్తూరు జిల్లాలో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. మిగతా జిల్లాలతో పోల్చుకుంటే ఇక్కడ వైసిపి నాయకులు చాలా యాక్టివ్ గా ఉన్నారు. ఇటీవల జగన్ జిల్లాలో పర్యటించిన సమయంలో మొత్తం నేతలంతా ఏకతాటి పైకి వచ్చారు. అయితే సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో ఆయనకు భయపడకుండా వైసిపి నేతలు గట్టి రాజకీయమే చేస్తున్నారు.చిత్తూరు జిల్లాలో బలమైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డివర్గం ఉంది. ఆయన రాయలసీమనే శాసించారు. కుప్పంలో చంద్రబాబును ఓడించాలని ప్రయత్నం చేశారు. అంతెందుకు హిందూపురం లాంటి టిడిపి కంచుకోటలో వైసీపీకి మరల్చాలని భావించారు. ప్రస్తుతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి ఎమ్మెల్యే గాను, కుమారుడు మిధున్ రెడ్డి రాజంపేట ఎంపీ గాను ఉన్నారు. దీంతో వారిని నియంత్రించాలన్న ప్రయత్నాలలో కూటమి ప్రభుత్వం ఉంది. కానీ అదేది సాధ్యం కాకపోతోంది. జగన్ అభిమాన నాయకులు ఈ జిల్లాలో అధికం. అందుకే వైసిపి నేతలను నిలువరించలేకపోతున్నారన్నది నిజం.పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి చిత్తూరు జిల్లాలో మార్పు తీసుకురావాలన్నది చంద్రబాబులక్ష్యంగా కనిపిస్తోంది. 2014 ఎన్నికల్లో సైతం చిత్తూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముద్ర చాటుకుంది. మెజారిటీ స్థానాలను దక్కించుకుంది. 2019లో అయితే ఒక్క కుప్పం మాత్రమే టిడిపి గెలుచుకుంది. 2024 ఎన్నికలు వచ్చేసరికి సీన్ మారింది. కానీ కూటమి ప్రభంజనంలో సైతం పెద్దిరెడ్డి కుటుంబం హవా చాటుకుంది. ఆ కుటుంబం నుంచి ముగ్గురు గెలిచారు. ఆ ముగ్గురితోనే జగన్ రాజకీయం నడిపిస్తున్నారు. కానీ చిత్తూరు జిల్లాను తన అదుపులోకి తెచ్చుకునే క్రమంలో చంద్రబాబు విఫలమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మరి దానిని ఆయన ఎలా అధిగమిస్తారో చూడాలి..

## కిరిటీ డ్యాన్స్ కు మంచి మార్కులు

హైదరాబాద్, జూలై 18,

ప్రముఖ పారిశ్రామికవేత్త, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి కథానాయకుడిగా పరిచయమైన సినిమా 'జూనియర్'. శ్రీ లీల హీరోయిన్. జెనీలియా కీలక పాత్ర చేశారు. కన్నడ స్టార్ రవిచంద్రన్, రావు రమేష్ తదితరులు నటించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ అయింది'జూనియర్' ప్రీమియర్ షోస్ చూసిన జనాలు అందరూ చెప్పే మాటలో కామన్ పాయింట్ ఒక్కటే... కిరీటి డ్యాన్సులు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అంటే తనకు ఇష్టమని సినిమా విడుదలకు ముందు కిరీటి చెప్పారు. డ్యాన్సుల్లో తన ఫేవరెట్ హీరో స్టైల్ ఫాలో అయ్యారు కిరీటి. యాక్షన్ సీక్వెన్సులు కూడా బాగా చేశారని పేరు వచ్చింది. నటుడిగా, హీరోగా ఆయనకు మంచి డెబ్యూ అని టాక్ వచ్చిందికిరీటి రెడ్డి డ్యాన్సులకు మంచి మార్కులు పడ్డాయి కానీ సినిమాకు మాత్రం సూపర్ హిట్, యునానిమస్ పాజిటివ్ టాక్ రాలేదు. కమర్షియల్ టెంప్లేట్, రొటీన్ ఫార్ములా కథతో సాగే సినిమా అని ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ చెబుతున్నారు. 'జూనియర్' ఫస్టాఫ్ కమర్షియల్ అయితే సెకండాఫ్ అంతా ఎమోషనల్‌గా సాగిందట. ఎన్నో సినిమాల్లో చూసిన సన్నివేశాలు మళ్ళీ మళ్ళీ తెరపై వచ్చినట్టు ఉన్నాయని కొందరు విమర్శలు చేస్తున్నారు. విలన్ క్యారెక్టర్ వీక్ అని కూడా టాక్ వచ్చింది.రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పాటల్లో 'వైరల్ వయ్యారి' కొన్నాళ్ళు వినిపించడం గ్యారెంటీ. ఆల్రెడీ విడుదలైన లిరికల్ వీడియోలో స్టెప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కిరీటి, శ్రీ లీల పెయిర్ డ్యాన్స్ బాగా చేయడం కూడా కలిసి వచ్చింది. సినిమా చూసిన జనాలు కిరీటి గురించి మాట్లాడుతున్నారు తప్ప హిట్ అని మాత్రం అనడం లేదు. సోషల్ మీడియాలో టాక్ ఎలా ఉంది? ట్విట్టర్‌లో ఎవరెవరు ఎలా వేశారు? అనేది ఒక్కసారి చూడండి.

## మాజీ ఎమ్మెల్యే రఘు రామి రెడ్డిపై మండిపడ్డ మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర..

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం కమిటీ అధ్యక్షులు ,మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురాం రెడ్డి పై మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మండిపడ్డారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ధనపాల జగన్ గారికి ఇవ్వవచ్చు కదా అని రఘు రామిరెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు .అది మా పార్టీ అంతర్గత విషయం.. మీకు ఎటువంటి సంబంధం లేదన్నారు.. నేను ఒకటి సూటిగా ప్రశ్నిస్తున్న.. మీ కుమారుడు నాగిరెడ్డి పార్టీ సమన్వయకర్తగా ఉన్నారు నేడు పార్టీ కార్యక్రమాలు గాని ఏ విషయాల్లో పాల్గొనకుండా  దూరంగా ఉన్నారన్నారు..ఈ కుమారుని కుండే సమన్వయకర్త పదవిని పార్టీ కోసం కష్టపడే రాచమల్లు రవికి గాని గంగాధర్ కు గాని ఇవ్వవచ్చు కదా అని రవీంద్ర ప్రశ్నించారు. నీకైతే ఒక న్యాయం వేరే వాళ్ళకైతే మరో న్యాయమా అని ఆయన కొని యాడారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో 16 ,17 వార్డుల్లో మీ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఎవరూలేని సమయంలో జగన్ వారి కుటుంబ సభ్యుల నిలబెట్టారు.. నువ్వు డబ్బులు ఇవ్వకపోవడంతో వారు విత్ డ్రా చేసుకున్నారు.. వెన్నుపోటు పొడిచింది ఎవరో చెప్పాలని చైర్మన్ రవీంద్ర పేర్కొన్నారు.

ధన పాల జగన్ను ఆర్థికంగా రాజకీయంగా అణగదొక్కింది ఎమ్మెల్యే రఘురాంరెడ్డి కాదా అని ఆయన ప్రశ్నించారు. అనగదొక్కబడ్డ వ్యక్తిని టీడీపీ పార్టీలోకి తీసుకొని వచ్చి రాష్ట్రస్థాయి నాయకున్ని చేశారు మా నాయకుడు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్... గత మున్సిపల్ ఎన్నికల్లో మీరు చేసిన అరాచకాలు వల్ల మైదుకూరు రాష్ట్రంలోనే టీడీపీ రెండవ స్థానంలో గెలుపొందిందని రవీంద్ర తెలిపారు. మా కౌన్సిలర్ అభ్యర్థిని ఇంటి వద్ద నుండి తీసుకెళ్లి మా చైర్మన్ అభ్యర్థిపై కిడ్నాప్ కేసు పెట్టించారు మీరు కాదా అని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యే ఒకటే సిద్ధాంతంతో ఉన్నారు అభిమానంతో పార్టీలోకి కౌన్సిలర్ లు వస్తే చేర్చుకొని చైర్మన్ చేయాలనుకున్నారన్నారు. రౌడీయిజం బలవంతం చేయొద్దని నిర్ణయించుకొని చేయలేదు.. అలా చేయాలి అనుకుంటే మున్సిపల్ చైర్మన్గా చేయడం ఒక్క నిమిషం పని అని ఆయన పేర్కొన్నారు. మా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మా నేత దనపల జగన్కు ఎటువంటి విభేదాలు లేవని ఆయన తెలిపారు. మా పార్టీ కార్యకర్తల కోసం ఏమైనా చేస్తానన్న మీరు పార్టీ పెట్టినప్పటి నుంచి ఉన్న ఇవి మహేశ్వర్ రెడ్డి, సంటి లక్ష్మయ్య భీమటం ఎంపీపీ వీరనారాయణరెడ్డి ,వాసు ,వేమారెడ్డి ,గంగాధర్ ఇతర నాయకులకు ఆర్థికంగా మీరేం చేశారో ఆయనే చెప్పాలన్నారు. మైదుకూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలు ఆర్థికంగా ఇబ్బంది పడే మా సుధాకర్ యాదవ్ సారు దరిన చేరుతున్నారని చైర్మన్ రవీంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బనకచర్లపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్రెడ్డి

హైదరాబాద్బనకచర్లపై చర్చలను ఇప్పుడు బీఆర్ఎస్ తప్పుబడుతోంది. బీఆర్ఎస్ హయాంలో జగన్తో చర్చలు జరపలేదా అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. గోదావరి జలాలకు మళ్లిస్తామని చెప్పలేదా . కేసీఆర్ అపరిచితుడిలా వ్యవహరిస్తున్నారు. రెండు రాష్ట్రాలు మాట్లాడుకుని పరిష్కారం చేసుకోవాలి. నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులుపడాలి. రేవంత్ నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి.

# ప్రైవేటు హాస్టల్స్ పై ఫోకస్..

# ప్రభుత్వం హాస్టల్స్ సంగతేంటీ

హైదరాబాద్, జూలై 18,




ప్రైవేట్ హాస్టళ్లలో పరిస్థితి, వాటిలో విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. అయితే కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన హాస్టళ్లలో విద్యార్థులు అత్యంత దయనీయమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు ప్రత్యక్షంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ వుమన్ అండ్ చైల్డ్ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద తనిఖీలు చేయడం వల్ల బట్టబయలయ్యాయి.తమ పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే తపనతో లక్షల రుపాయాలు వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు చెందిన వారు సైతం కార్పొరేట్ విద్యా సంస్థలలో చేర్పిస్తున్నారు. కాని అందుకు తగిన విధంగా విద్యార్థులకు వసతులు కల్పించే విషయంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న తీరు కల్లారా చూస్తే తప్ప తెలియదు. ప్రధానంగా ఈ విద్యా సంస్థల వైపు అధికారులు కన్నెత్తి చూడరు. లోపల ఏం జరుగుతుందో బయటికి తెలియకుండా జాగ్రత్త పడతారు. అవసరమైతే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో వెనుకాడరనే విమర్శలున్నాయి. కనీసం తల్లిదండ్రులను కూడా లోపలికి అనుమతించకపోవడం. వారు ఏ పరిస్థితులో హాస్టళ్లో ఉంటున్నారు. ఎలా, ఏం తింటున్నారు.. అనే విషయాలపై బయటికి ఎవరు చెప్పినా, వారిని మానసిక వేధించడం, పనిష్మెంట్ కింద సస్పెండ్ చేయడం లాంటి దుర్మార్గపు పోకడలను అనుసరిసరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ పరిశీలనలో బయటపడ్డాయి. కాని వారిపై చర్యలు తీసుకునే ధైర్యం గత ప్రభుత్వాలు చేయలేదు. ఈ ప్రభుత్వమైనా ఆ దిశలో అడుగులు వేయాలని కోరుకుంటున్నారు.అయితే ప్రైవేట్ హాస్టళ్లలో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేయడం లేదని, అక్కడి పరిస్థితి, అక్కడ ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలనే ప్రశ్న ఉదయించడం సర్వసాధారణమే. కాని అందుకు ఆమె ధీటైన సమాధానం చెప్పారు. కేవలం ప్రైవేట్ సంస్థలు కాకుండా ప్రభుత్వ హాస్టళ్లు విజిట్ చేసిన సందర్భాలను గుర్తు చేస్తూ ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు. అయితే వాటి పరిస్థితి లక్షలు పెట్టి చదివిస్తున్న హాస్టళ్లతో పోల్చడం సమంజసం కాదు. ప్రభుత్వ హాస్టళ్లలో పరిస్థితి అనుకున్న స్థాయిలో మెరుగ్గా లేకపోయినా, ప్రైవేట్ హాస్టళ్లలలో పరిస్థితి మరీ దయనీయంగా కనిపిస్తోంది.కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద విషయానికి వస్తే, ఒక ఉన్నతాశయంతో జెడ్పీటీసీగా ఎన్నికై రాజకీయాల్లోకి వచ్చిన ఆమె కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా సేవలందిస్తు వస్తున్నారు. రాజకీయ ఉద్దండులు మాజీ మంత్రి ఎమ్మెస్సార్ శిష్యురాలిగా, దివంగత రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో మాట తప్పని, మడమ తిప్పని సిద్దాంతాన్ని పునికిపుచ్చుకున్ననేరెళ్ల శారద వేసే ప్రతి అడుగుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు బలమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు ఆమె ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం, అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడంతో పాటు సమస్యలను ఆకలింపు చేసుకొని వాటి పరిష్కారానికి ఎంతదూరమైన వెళ్లేందుకు వెనుకాడని మనస్తత్వం వుమన్ కమిషన్ చైర్ పర్సన్ పదవిలో రాణించేందుకు దోహదపడింది.ఏ సమస్యనైనా చెప్పుకోలేక, లోలోపల కుమిలిపోతూ బాధ అనుభవిస్తున్న విద్యార్థినుల సమస్యలను పట్టించుకోవడం, తామున్నామన్న భరోసా కల్పించే విషయంలో ఒక బలమైన అడుగు పడిందని భావించవచ్చు. అయితే ఒకేసారి పూర్తిగా ప్రక్షాళన సాధ్యం కాకున్నా, అంచెలంచెలుగా మార్పుకు ఈ అడుగు శ్రీకారం కావాలని, ఇలాంటి ప్రయత్నానికి అందరి మద్దతు ఉంటేనే పరిస్థితులు మారుతాయని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

# వెలవెలబోతున్న సోషల్ మీడియా పాఫం...రేవంత్

హైదరాబాద్, జూలై 18,

మీ కష్టం పగోడికి కూడా రావద్దు సీఎం సార్.. ఎంత పాపం ఇదీ.. మరీ ఇంత ఘోరమా.. దేన్నైతే ఆయుధంగా మలిచి బీఆర్ఎస్ ను గద్దెదించాడో అదే ఆయుధంతో ఇప్పుడు బీఆర్ఎస్ కొడుతుంటే పాపం రేవంత్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.. తట్టుకోలేకపోతున్నాడు. వేదికలపై ఇదే చెప్పుకొని బాధపడుతున్నాడు.సాధారణంగా అధికారంలో ఉంటే కొండంత బలం ఉంటుంది. ఆ బలంతో ఏమైనా చేయవచ్చు. ఈ కారు రేసింగ్ లో కేటీఆర్ ను జైలుకు పంపే సదావకాశం వచ్చినా రేవంత్ ఆ ధైర్యం చేయలేదు. ఎందుకంటే దాని వల్ల నష్టమే తప్ప లాభం లేదని స్వయంగా జైలుకెళ్లి సీఎం అయిన రేవంత్ కు విషయం బాగా తెలుసు. సానుభూతితో కేటీఆర్ తన ప్రభుత్వానికి ఎసరు పెడుతాడని తెలుసు. అందుకే కేసీఆర్, కేటీఆర్ ల విషయంలో రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందడుగు వేయడం లేదు.ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహకర్త ఐడియాలజీతో సోషల్ మీడియా ద్వారా యుద్ధం చేసి గెలిచాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ను గద్దెదింపడంలో ఇదే సోషల్ మీడియా కాంగ్రెస్ కు పాశుపతాస్త్రమైంది. ఎంతలా అంటే.. ఇన్ని సంక్షేమ పథకాలు పంచే బదులు ఓ 30 యూట్యూబ్ చానెల్స్ ను, సోషల్ మీడియాలను పెట్టుకుంటే మేం గెలిచే వాల్లం అని స్వయంగా కేటీఆర్ అన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అందుకే ఓడిపోగానే కేసీఆర్ చేసిన మొదటి పని.. చిన్నా చితక జర్నలిస్టులందరినీ చేరదేరి వారితో సోషల్ మీడియా సైన్యాన్ని తయారు చేసి రేవంత్ రెడ్డి మీదకు వదిలారు. వారు తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా.. రేవంత్ కు అంటగట్టి నానా యాగీ చేస్తున్నారు.ఎంత కంట్రోల్ చేద్దామన్నా ఇది రేవంత్ చేయి దాటిపోయింది. అప్పట్లో మహబూబ్ నగర్ లో రైతులపై అఘాయిత్యం కానీ.. హైడ్రా కూల్చివేతలు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజర్ తవ్వకాలు ఇలా మొత్తం రేవంత్ ఇమేజ్ ను జాతీయ స్థాయిలో డ్యామేజ్ చేయించడంలో కేటీఆర్ సక్సెస్ అయ్యారు.ఇప్పుడు ఏకంగా తెలంగాణలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉండగానే.. ఆయనకే వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ం-జి అవినీతి పేరిట హోర్డింగులు పెట్టించి కాంగ్రెస్ ప్రభుత్వం పరవు తీస్తున్నారంటే బీఆర్ఎస్ క్యాంపెయిన్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్ సోషల్ దెబ్బకు కాంగ్రెస్ విలవిలలాడుతోంది. రేవంత్ రెడ్డికి తలబొప్పి కడుతోంది. 'ఫాఫం రేవంత్ రెడ్డి' అని బిత్తిరి సత్తి భాషలో వాపోవడం తప్ప మనం చేసేది ఏమీ లేదు..=

# కేటీఆర్, లోకేష్ డిన్నర్ మీటింగ్ .

హైదరాబాద్, జూలై 18,

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం జరగబోతుందా? ఉప్పు, నిప్పులు కలవడానికి కారణాలేంటి? ఇదే ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీ రెండూ ఒకరంటే ఒకరికి పడవు. అది జగమెరిగిన సత్యం. కేసీఆర్, జగన్ కు, చంద్రబాబు, రేవంత్ రెడ్డిలకు మధ్య ఉన్న కెమెస్ట్రీ అందరికీ తెలుసు. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన కేసీఆర్ వేరే పార్టీ పెట్టుకుని ముఖ్యమంత్రి అయినప్పటికీ చంద్రబాబును తొలి నుంచి వ్యతిరేకించడంలో ముందుంటారు. అందుకే జగన్ కు దగ్గరయ్యారు. జగన్, కేసీఆర్ లు రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య అనేక సార్లు చర్చలు జరిగాయి. ఒకరి వద్దకు మరొకరు వెళ్లి కలుసుకుని కష్టసుఖాలను మాట్లాడుకున్నారు. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు జాతీయ స్థాయిలో పడకపోయినా, వీరిద్దరి మధ్య సత్సంబంధాలున్నాయన్నది వాస్తవం. అందుకే ఇప్పటికే ఒకసారి హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో సమావేశమై ఇరు రాష్ట్రాల మధ్య విభజన సందర్భంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకునే దిశగా చర్చలు జరిగాయి. తాజాగా ఢిల్లీలో గోదావరి, కృష్ణా నదీ జలాల వాటాపై కూడా ఇరు రాష్ట్రాల ముఖ్మమంత్రుల సమావేశం జరిగింది. ఎవరు అధికారంలో ఉన్నా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్య కలిగి ఉండటం అందరూ హర్షించదగ్గ విషయమే. కానీ ఇక్కడ అర్థం కాని విషయమేంటంటే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమావేశం అవ్వడంపైనే చర్చ జరుగుతుంది. ఇది అఫిషియల్ మీటింగ్ కాదు. డిన్నర్ మీటింగ్ అని సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరువురు నేతలు యువ నేతలు కలవడంతో ఖచ్చితంగా తాజా రాజకీయాలపై చర్చ జరిగి ఉంటుందన్న అంచనాలు మాత్రం వినపడుతున్నాయి. అయితే ఏ అంశంపై చర్చించడానికి కేటీఆర్, లోకేశ్ కలిశారన్నది తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలపై వీళ్లిద్దరూ మాట్లాడుకున్నారా? అంటే రెండు పార్టీలు కలసి పోటీ చేసే అవకాశం లేదు కాబట్టి ఆ విషయం మాత్రం కాదని అందరికీ తెలుసు. కాకుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనే కేటీఆర్, లోకేశ్ చర్చించి ఉంటారని అంటున్నారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందినప్పుడు కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చారు. మాగంటి గోపీనాథ్ 2014లో టీడీపీ గుర్తుపై గెలిచి తర్వాత బీఆర్ఎస్ లోకి మారారు. త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాట్లాడుకునేందుకు మాత్రమే ఈ ఇద్దరు నేతలు కలిసినట్లు ప్రచారం జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ కుటుంబం నుంచి ఎవరినైనా పోటీకి దింపాలా? మరెవరైనా అభ్యర్థిని బరిలోకి దింపితే ఎలా ఉంటుందన్న దానిపై ఇద్దరి మధ్య చర్చ జరుగినట్లు తెలిసింది. కేటీఆర్, లోకేశ్ భేటీలో కేవలం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీద మాత్రమే చర్చ జరిగి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఇద్దరు యువనేతల కలయిక మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టిస్తుందనే చెప్పాలి.

## అమ్మాయి శరీరంపై కమిలిన గాయాలు- పగిలిన లివర్! ...

బద్వేలు కడప జిల్లా జమ్మలమడుగు మండలం గండికోటలో హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని కేసును ఛేదించడానికి పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. సాంకేతిక ఆధారాలు సేకరించడానికి గండికోటలో హత్య జరిగిన ప్రాంతానికి గురువారం మరోసారి పోలీసు బృందం వెళ్లి ఆధారాల సేకరణలో నిమగ్నమైంది. బుధవారం గండికోటకు వచ్చిన కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఒక ఆధారం లభించిందనీ సాయంత్రానికి కేసు ఛేదిస్తామని చెప్పినా దాని నిర్ధారణ కోసం ఇప్పటికి కూడా పోలీసులు తర్జన భర్జన పడుతున్నారు. సీసీటీవీ దృశ్యాలను మరోసారి అధ్యయనం చేస్తున్నారు.డాగ్ స్క్వాడ్, పోస్టుమార్టం నివేదికను దగ్గర పెట్టుకొని పలువురు అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే 60 మందికి పైగా అనుమానితులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. యువకుడు లోకేశ్?ను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరోసారి అతని ద్వారా వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. హత్యలో అతని ప్రమేయం లేకపోయినా అతని అల్లరి గ్యాంగ్ ఏమైనా ఈ ఘాతుకానికి పాల్పడిందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. పరువు కోసం అమ్మాయి కుటుంబ సభ్యులు ఏమైనా హత్య చేశారని కోణంలో కూడా వారి కుటుంబ సభ్యులను ప్రశ్నిస్తున్నారు.ఇవి కాకుండా మూడో కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. గండికోటకు ఈనెల 14వ తేదీన పర్యాటకులు ఎవరెవరు వచ్చారు అనే దాని పైన వివరాల సేకరించి అనుమానితుల్ని ప్రశ్నిస్తున్నారు. చిన్న ఆధారం లభించినా దాన్ని నిర్ధారించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కేసు కొలిక్కి తీసుకురావడానికి మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ కేసును ఛేదించడానికి సాంకేతిక బృందం నిరంతరం శ్రమిస్తోందని పోలీసు వర్గాలు అంటున్నాయి. గండికోటలో ప్రైవేటు గదులు అద్దెకిచ్చే యజమానులు కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు.జమ్మలమడుగు మండలం గండికోటలో ఈ నెల 14వ తేదీన ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైంది. అప్పటి నుంచి అనుమానితులు, బాధితులను పోలీసులు పలుమార్లు విచారిస్తున్నారు. అయినా ఈ ఘాతుకానికి కారణాలు తెలియడం లేదు. ఈ కేసులో చిక్కుముడులు విప్పేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా ఓ కొలిక్కి రావడం లేదు. యువతి సోదరుడిని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకుని విచారించారు. అదే రోజు గండికోట వెళ్లిన అతని ఫోన్ కాల్ డేటాను సైతం విశ్లేషిస్తున్నారు.లోకేశ్ అనే యువకుడు విద్యార్థినితో బైక్?పై గండికోటకు వెళ్లిన సమయాన్ని కాలేజీ యాజమాన్యం నుంచి ఆమె సోదరుడు తెలుసుకున్నారు. యువతి సోదరుడు వస్తున్నారనే అనుమానంతో లోకేశ్ యువతిని వదిలేసి బైక్?పై ఒంటరిగా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు విద్యార్థిని సోదరుడు అక్కడికి వచ్చారు. పదిహేను నిమిషాల పాటు ఉండి గండికోటలోనే ఉండి, లోకేశ్ అక్కడ లేదని తెలుసుకుని వెనుదిరిగినట్లు చెప్తున్నారు. గండికోటలో 12 గంటల వరకు బతికే ఉన్న విద్యార్థిని, ఆ తర్వాత ఎలా హత్యకు గురైందని పోలీసులు విచారిస్తున్నారు.మృతదేహంపై కమిలిన గాయాలు: ఇంటర్మీడియట్ విద్యార్థిని పోస్టుమార్టం రిపోర్టులో పలు విస్తుగొలిపే అంశాలు వెలుగుచూశాయి. పోలీసులకు యువతి మృతదేహం లభ్యమైనప్పుడు ఆమె ఒంటిపై ఎలాంటి దుస్తులు లేవు. శరీరంపై పలుచోట్ల, భుజంపై రెండుచోట్ల పెద్దగా కమిలిన గాయాలున్నాయి. ముక్కు పగిలిపోయి, అరికాళ్లు కమిలిపోయి ఉన్నాయి. కాలేయం పగిలిపోయిందని రిపోర్టులో తేలింది. నిందితులు పిడిగుద్దులు కురిపించి, రాళ్లు, కర్రలతో దాడి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

## మొక్కలు నాటుదాం ...కాలుష్యాన్ని నివారిద్దాం.. ఎంపీడీవో లలిత.

కమాన్ పూర్  మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించే బాధ్యత మనందరిపై ఉందని కమాన్ పూర్ ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి మరియు స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లలిత మాట్లాడుతూ నేడు కాలుష్యం పెరిగిపోతుందని దాని నివారణ ఒక్కటే మొక్కలు నాటడం చెట్లను పెంచడం అని అన్నారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా మారుతాయి అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటాలని ఆమె పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో స్వచ్ఛత పాటించి చెత్తాచెదారం లేకుండా చూడాలని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం శైలజ శాంతి, ఇన్చార్జి ఎంపీఓ అల్వాల మారుతి, గ్రామ కార్యదర్శి అంబటి శంకర్, సీసీ ఎల్లమ్మ,బర్ల భూమయ్య లక్ష్మణ్ తోపాటు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు మహిళా గ్రూప్ సభ్యులు గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘం కార్యాలయాన్ని పరిశీలించిన తెదేపా అధ్యక్షుడు

బ్రహ్మంగారిమఠం  తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని శుక్రవారం కాబోయే చైర్మన్ యల్లటూరు సాంబశివారెడ్డి తో కలిసి పరిశీలించిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి. వారం లేదా పది రోజుల్లో నూతన చైర్మన్ గా యల్లటూరు సాంబశివారెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమీకరణకు ఆమోదించిన కేబినెట్

## 9న జరిగిన సమావేశంలో నిర్ణయం

అమరావతి జూలై 18, (

రాజధాని నగర విస్తరణలో భాగంగా రెండో దశ భూ సమీకరణకు ఈ నెలాఖరులోపు 24, 25 తేదీల్లో నోటిఫికేషన్ ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. అనుకోని పరిస్థితులు ఎదురైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి సింగపూర్ వెళ్లే లోపే దీనిపై స్పష్టమైన ప్రకటన రానుంది. ఇటీవల జరిగిన సిఆర్డిఏ ఆథారిటీ సమావేశంలో తుళ్లూరు, అమరావతి మండలాల్లో ఏడు గ్రామాల్లో భూ సమీకరణకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జులై 9వ తేదీన జరిగిన క్యాబినెట్ సమావేశంలోనూ ఆమోదం లభించింది. ఎపిసిఆర్డిఏ చట్టం సెక్షన్ 55లోని సబ్సెక్షన్ 2 ప్రకారం సిఆర్ డి ఏ రీజియన్ పరిధిలో భూ సమీకరణ పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీనిలో నోటిఫికేషన్ ఎప్పుడు ఇవ్వాలనే తేదీని ఖరారు చేయలేదు. దీంతో పూలింగు జరుగుతుందా లేదా అనే అంశంపై గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఈనెలాఖరులోపే పూలింగు నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనికి సంబంధించిన కార్యాచరణ కూడా సిద్ధం చేశారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహాశీల్దార్, డిప్యూటీ తహాశీల్దార్ల నియామక ప్రక్రియను వేగవంతం చేశారు.

# జడ్పీ భేటికి హాజరయిన మంత్రి ఆనం

నెల్లూరు

జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన నెల్లూరు జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది.



ముఖ్య అతిధి గా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హాజరయ్యారు. శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కావలి, ఉదయగిరి శాసనసభ్యులు డి వి కృష్ణ రెడ్డి, కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తదితరులు పాల్గోన్నారు. దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ బాలచెన్నయ్య కి సభ సంతాపం తెలిపింది.

====================

# ఓటేసిన పాపానికి కాటికి పంపుతున్న కాంగ్రెస్ కేటీఆర్

ఖమ్మం మమత హాస్పిటల్ గ్రౌండ్ కి చేరుకున్న మాజీ మంత్రి కేటీఆర్, పువ్వాడ అజయ్ కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

కేటీఆర్ మాట్లాడుతూ పదేళ్లలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. కాంగ్రెస్ ఇచ్చిన బోగస్ హామీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. నిరుద్యోగులు, మహిళలు, వృద్దులు, ఇలా అనేక వర్గాల ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెలబెట్టుకోలేదని అన్నారు. ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటికి పంపుతుంది. ఇప్పటికీ ఇప్పుడు ఎన్నికలు జరుగుతే నూటికి నూరం శాతం బీఆర్ఎస్ వంద సీట్లతో అధికారంలోకి వస్తుంది. బీఆర్ఎస్ పాలన విలువ ప్రజలకు తెలియాలంటే మరో మూడు సంవత్సరాలు ఇబ్బంది పడాల్సిందే. పొంగులేటి బాంబుల మంత్రి అని, భట్టి కమీషన్ల మంత్రిఅని, రైతుల ఇబ్బందులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు వారి సమస్యలు తెలియడం లేదా అని ప్రశ్నించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు రాష్ట్ర పార్టీ అండగా ఉంటుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల జెడ్పీ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకుందాం. ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక ఓటువేసి కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

# మదన్ లాల్ కు కేటీఆర్ నివాళులు

ఖమ్మం :మాజీ మంత్రి కేటీఆర్, వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మదన్ లాల్ కుటుంబ సభ్యులను అయన పరామర్శించారు. ఆయన వెంట మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు ఎంపీ గాయత్రి రవి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తదితరులున్నారు

# కోరం కోరతలు

## వరుస వాయిదాలు పడుతున్న జడ్పీ భేటీలు

మచిలీపట్నం మచిలీపట్నం శుక్రవారం కృష్ణా జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు కోరం లేక ఒక్కొక్కటిగా వాయిదా పడుతున్నాయి. మొత్తం 7 స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతానికి మూడు స్థాయి సంఘ సమావేశాలు వాయిదా పడ్డాయి. అధికారులు స్థాయి సంఘ సమావేశాలకు హాజరయ్యారు.

# క్రెడిట్ వార్ షురూ

హైదరాబాద్, జూలై 18, (

తెలంగాణ వాటర్ వార్‌లో నయా ట్రెండ్ షురూ అయింది. ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి. ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది. ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గత బీఆర్ఎస్ సర్కార్?సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టుల నుంచి కాంగ్రెస్ సర్కార్ విడుదల చేస్తున్న ప్రతి నీటిబొట్టు తమ కష్టమే అంటోంది గులాబీ పార్టీ. నీటి విడుదల తమ పుణ్యమే అంటూ క్లెయిమ్ చేసుకుంటోంది బీఆర్ఎస్..లేటెస్టుగా భద్రాద్రి సీతారామ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు దగ్గర.. మొదటి లిఫ్ట్ పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలు ప్రవహించాయి. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడంతో.. పంటలు ఎండకుండా గోదావరి జలాలను విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఇదంతా తమ కష్టమే అంటోంది బీఆర్ఎస్. గతంలో కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్టే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్. ఈమేరకు ఆయన చీలో పోస్ట్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నుంచి జలాల విడుదల క్రెడిట్ తమదేనంటూ చెప్పకనే చెప్పారు హరీష్.ఇక కొద్ది రోజుల ముందు కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. అప్పుడు కూడా ఇలాంటి ట్వీట్‌తోనే పొలిటికల్ హీట్ పెంచారు హరీష్. సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అది తమ విజయమే అంటూ తమ ఖాతాలో వేసేసుకున్నారు హరీష్‌రావు. బొట్టుబొట్టులో రాజకీయంతో తెలంగాణ పాలిటిక్స్ వేడెక్కాయి.

# కాళేశ్వరం ఇంజనీర్ల దగ్గరే 1000 కోట్లా...

## ఎటీఎంగా మారిన ప్రాజెక్ట్

హైదరాబాద్, జూలై 18,

విపక్షాల మధ్య మాటల యుద్ధం, ఇంకో పక్క కాళేశ్వరంకు పనిచేసిన అధికారుల ఆస్తులు బయటపడుతున్న అవినీతి బాగోతం? ఇవన్నీ చూస్తుంటే, నిజంగా ఈ వ్యవస్థకు న్యాయం చేసే శక్తి ఉందా అనే అనుమానం తలెత్తడం సహజం.ఇంత పెద్ద కుంభకోణంలో మొదటగా పట్టుబడిన వారు ఇద్దరు ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు (ఈఎన్‌సీలు), ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ). వీరు కేవలం ఉద్యోగస్థులే కావడంతోనే ఇలా పట్టుబడ్డారు అనేది స్పష్టంగా తెలుస్తోంది. వీరిలో మురళీధర్ రావు (రిటైరైన ఈఎన్‌సీ), హరిరామ్ నాయక్ (కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీగా పనిచేశారు), నూనె శ్రీధర్ (సాగునీటి శాఖలో ఈఈగా పనిచేశారు) ఉన్నారు. ఇవాళ ఈ ముగ్గురి ఆస్తుల విలువ రూ.1000 కోట్లు దాటుతుందని అంచనా. లగ్జరీ విల్లాలు, వాణిజ్య సముదాయాలు, ఎకరాల కొద్దీ భూములు, విదేశాల్లో పెళ్లిళ్లు? ఇవన్నీ చూస్తుంటే అవినీతికి కొలమానమే మిగిలేది కాదు. కేవలం ఉద్యోగస్థులైన వీరు ఇంత సంపాదించారంటే, వీరి వెనుక ఉన్న పెద్ద కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల అక్రమార్జన ఇంకెంత భారీ స్థాయిలో ఉంటుందో ఊహించడమే కష్టం. ఈ కేసును ఈడీ చాలా తీవ్రమైన కోణంలో చూస్తోంది. ఇప్పటికే ఏసీబీ దర్యాప్తు నివేదికలు, ఎఫ్ఐఆర్‌లు, కస్టడీ నివేదికలు అడిగింది. విదేశాల్లో ఖర్చులు, కంపెనీల్లో పెట్టుబడులు, కుటుంబ సభ్యుల ద్వారా కాంట్రాక్టుల కేటాయింపులు అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటోంది. ముఖ్యంగా నూనె శ్రీధర్ కుమారుడి థాయ్‌లాండ్ వివాహం, మురళీధర్‌రావు కుమారుడు అభిషేక్‌రావు పెట్టుబడులపై ఈడీ దృష్టి పెట్టింది. మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేయడం ద్వారా, ఈ అక్రమ సంపాదనకు మూలాలను, అది ఎలా దారి మళ్లించబడింది అనే అంశాలను బయటపెట్టాలని ఇఆ ప్రయత్నిస్తోంది.గతంలో అవినీతి చేసిన అధికారుల్లో పట్టుబడినవాళ్లు ఎవరైనా జైలుకెళ్లారా? కేసులు ఏదైనా తుది తీర్పుకు వచ్చాయా? అంటే ఏదీ జరగలేదు. ఇవన్నీ చూస్తుంటే, అవినీతిపై జరుగుతున్న విచారణలు కూడా ఓ నాటకంగా మారిపోతున్నాయేమో అనిపిస్తుంది. ఈ ముగ్గురిని శిక్షించలేని స్థితిలో ఉంటే, వారి వెనుకనున్న పెద్ద కాంట్రాక్టర్లు, రాజకీయ నేతల బాగోతాలపై ఏం చేయగలరు? గతంలో జరిగిన అనేక పెద్ద అవినీతి కేసుల్లో నిందితులు శిక్షించబడకపోవడం, లేదా ఆలస్యంగా తీర్పులు రావడం వంటివి ప్రజల్లో విచారణ వ్యవస్థపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి.సీఎం రేవంత్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులపై సిట్ కాదు, ప్రత్యేక న్యాయ విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలి. ఎక్స్‌టెన్షన్, రాజకీయ ప్రమేయం లేని నిజమైన న్యాయం జరగాలంటే అదే సరైన నిర్ణయం. లేకపోతే? రేవంత్ కూడా ఆ తాను ముక్కే అన్న అపప్రద ప్రజల గుండెల్లో మిగిలిపోతుంది. తెలంగాణ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఈ ప్రభుత్వం నిజంగానే అవినీతిపై యుద్ధం చేస్తుందా? లేక ఇది కూడా ఒక రాజకీయ నాటకమేనా అనేది కాలమే నిర్ణయించాలి.

# మహారాష్ట్రలోకి తెలంగాణ గ్రామాలు

అదిలాబాద్, జూలై 18,

నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో దాదాపు 13 ఏళు పోరాడిన తెలంగాణ సమాజం చివరకు 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంది. రాష్ట్ర విభజన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు గ్రామాలను ఏపీలో కలిపేశారు. 11 ఏళ్లు గడిచినా ఆ ఏడు గ్రామాల ప్రజలు ఇప్పటికీ తమను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతున్నారు. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇందుకోసం ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు అధికారం పోగానే మళ్లీ ఏడు గ్రామాలను తెలంగాణలో కలపాలని కోరుతోంది. ఇక ఇప్పుడు మరో 14 గ్రామాలను లాక్కునేందుకు మహారాష్ట్రలోని బీజేపీ సర్కార్ పావులు కదుపుతోంది.తెలంగాణలోని రజురా, జివాటి తాలూకాల్లో ఉన్న 14 గ్రామాలను మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో విలీనం చేసే ప్రక్రియను మహారాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బవన్కులే ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ గ్రామాలు దీర్ఘకాలంగా సరిహద్దు వివాదంలో ఉన్నాయి. ఈ నిర్ణయం ఈ సమస్యను పరిష్కరించడంలో కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. ఈ 14 గ్రామాల ప్రజలు తమను ఎప్పటి నుంచో మహారాష్ట్రలో విలీనం చేయాలని కోరుతున్నారట. జమాబందీ రికార్డుల ప్రకారం, ఈ గ్రామాలు మహారాష్ట్ర భూభాగంలోనే ఉన్నట్లు చూపుతున్నాయని మహారాష్ట్ర మంత్రి బవన్కులే తెలిపారు. ఈ గ్రామాలు ప్రస్తుతం తెలంగాణ, మహారాష్ట్ర రెండు రాష్ట్రాల ఓటరు జాబితాలో ఉన్నాయి. దీని వల్ల గ్రామస్తులు రెండు రాష్ట్రాల నుంచి ప్రయోజనాలు పొందుతున్నారు.ఈ గ్రామాలు 1956 నుంచి మహారాష్ట్ర, తెలంగాణ (గతంలో ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా) మధ్య 80 చదరపు కిలోమీటర్ల వివాదాస్పద భూభాగంలో ఉన్నాయి. ఈ సమస్య సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది, కానీ గ్రామస్తులు రెండు రాష్ట్రాల నుంచి?ప్రయోజనాలు పొందుతూ రెండు రాష్ట్రాల గుర్తింపును కలిగి ఉన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ విలీన నిర్ణయాన్ని సమర్థించారు. ఇది దీర్ఘకాల సమస్యకు పరిష్కారం కాగలదని భావిస్తున్నారు.ఈ గ్రామాల్లోని జనాభా ప్రధానంగా మరాఠీ మాట్లాడే ఎస్సీ సామాజిక వర్గాలవారు. 1970?71 నుంచి మహారాష్ట్రలోని నాందేడ్, పర్భణీ, జల్నా జిల్లాల నుంచి వలస వచ్చిన కొంతమంది ముస్లింలు ఉన్నారు. ఈ విలీనం వారి అడ్మినిస్ట్రేటివ్ సమస్యలను పరిష్కరించి, భూమి హక్కులను స్థిరీకరించడంతోపాటు రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావాలని మహారాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే తెలంగాణ ప్రజలు మాత్రం కేంద్రంలో, మహారాష్ట్రలో అధికారంలో ఉన్నామని మా గ్రామాలను లాక్కుంటారా.. ఏమిటీ అరాచకం అని ప్రశ్నిస్తున్నారు

# నేత్రపర్వంగా అప్పన్న సహస్ర నామార్చన

విశాఖపట్నం

శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్ర నామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు

# డ్రైనేజ్ కాలువలో పడేసిన నవజాత మగ శిశువు మృతి.

అనకాపల్లి చోడవరం మండలం అంబేరిపురం గ్రామంలో నవజాత శిశువును మురుకు కాలవలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పూట పడేశారు పూర్తిగా అవయవాలతో పుట్టిన శిశువును కాలువలో ఉండడం చూసిన గ్రామస్తులు సమాచారం తెలుసుకున్న చోడవరం సీఐ అప్పలరాజు తన సిబ్బందితో దర్యాప్తు చేస్తున్నారు అనకాపల్లి డిఎస్పి శ్రావణి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు పంచాయతీ, రెవెన్యూ వైద్యాధికారులు అంగనవాడి,ఆశా కార్యకర్తల తో విచారణ చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వేదల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడరాష్ట్రంలోని పేదల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 16,17 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని, ఆత్మీయ పలకరింపుల మధ్య ఎమ్మెల్యే రాము శుక్రవారం ఉదయం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు.ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు అందచేశారు.పర్యటనలో భాగంగా 17వ వార్డులోని సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి ఎమ్మెల్యే రాము,కూటమి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని స్థానికులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి తల్లుల ఖాతాలో నగదు వేసి ఆదుకున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తున్నారన్నారు. రాబోవు నాలుగేళ్లలో గుడివాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వాటి అమలు దిశగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబశివరావు, గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, గోకవరవు సునీల్ కుమార్, ముళ్ళపూడి రమేష్ చౌదరి, గడియాల గణేష్, వేశపోగు ఇమ్మానుయేలు, నేరసు కాశి, దేవరపల్లి కోటి, ఆదినారాయణ, లోయ విజయ్, అజయ్ రానా, నిరంజన్, వర్రి నాగరాజు, మానం రమేష్, గుదే రమణ, అల్లాడ శ్రీను, సయ్యద్ జబీన్, ఓఆ రఫీ, దొండపాటి మహేష్, తులసి రాణి, మల్లికా బేగం.... 16వ వార్డు టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, కనకారావు, బూసి భాస్కరరావు, ద్రోణాదుల కుమార్, ముక్కు హరి, తమ్మిశెట్టి గోపి, చల్ల బాలాజీ, అనపర్తి హిమగిరి, చల్లా వెంకటేశ్వరమ్మ.... 17వ వార్డు టిడిపి నాయకులు మరీదు రోహిణి కుమార్, మద్దుకూరి ప్రభాకర్, ముక్కుడు ఉమా, మరీదు కరుణ, మెరుగుమాల రంగారావు, సొంటి రామకృష్ణ, షేక్ బాజీ, షాకీర్, పట్టణ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

# ఖమ్మం ఆస్పత్రిలో దొంగలు పడ్డారు..

ఖమ్మం, జూలై 18,

ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు ఐసీయూ వెంటిలేటర్లు మాయమయ్యాయి. కరోనా సమయంలో రూ.22 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ఈ వెంటిలేటర్లు కనబడకుండా పోవడంతో ఆసుపత్రి సిబ్బందిలో కలకలం రేగింది. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఆసుపత్రిలోని వ్యక్తుల పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు. దీనితో పాటు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు కూడా మాయమయ్యాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కాదేది కవితకు అనర్హం అన్నట్లు.. కొందరు దొంగలు తమ చేతివాటానికి కూడా ఎలాంటి హద్దులు లేవని ఫిక్సవుతారు. ఇళ్లు, బళ్లు, బ్యాంకులు, ఆలయాలు మాత్రమే కాక ఆఖరికి ఆస్పత్రులను కూడా వదలడం లేదు. తాజాగా ఖమ్మంలో ఇదే సంఘటన వెలుగు చూసింది. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో దొంగలు పడ్డారు. ఏకంగా 22 లక్షల రూపాయల విలువైన సొత్తు దోచుకెళ్లారు. అయితే ఇది జరిగటి సుమారు రెండు నెలల పైనే అవుతోంది. కానీ ఇప్పుడు బయట పడింది. మరీ ఇంతకు వారు చోరీ చేసిందేంటంటే..ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో దొంగలు పడ్డారు. కరోనా సమయంలో లక్షల రూపాయలు పెట్టి కొన్న రెండు వెంటిలేటర్లు మాయమయ్యాయి. ఐసీయూ, కార్డియాక్ ఐసీయూ వింగ్‌లో ఉండాల్సిన వెంటిలేటర్లు చోరీకి గురైనట్లు తెలిసింది. ఇది ఆసుపత్రిలోని వ్యక్తుల పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు. మెషీన్లు పోయినట్లు తెలియడంతో అధికారులు విచారణ మొదలుపెట్టారు. రూ.22 లక్షల విలువైన వెంటిలేటర్లు కనిపించకుండా పోవడం కలకలం రేపుతోంది.కరోనా వ్యాప్తి సమయంలో కేంద్ర ప్రభుత్వం రూ.22 లక్షలు నిధులు విడుదల చేసింది. ఆ డబ్బుతో రెండు వెంటిలేటర్లను కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన గ్రీన్ యాపిల్ మెడికల్ సిస్టమ్స్ అనే కంపెనీ వీటిని సరఫరా చేసింది. రూల్ ప్రకారం మెషీన్ల సర్వీసింగ్, మెయింటెనెన్స్ కూడా ఆ కంపెనీనే చూసుకోవాలి. ఈ సంవత్సరం మే నెలలో సర్వీసింగ్ కోసం కంపెనీ వాళ్లు వచ్చారు. అప్పుడు రెండు మెషీన్లు కనిపించలేదు. వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ గత నెల అనగా జూన్ 19న డీసీహెచ్ఎస్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు బుధవారం తెలిసింది.ఈ రెండు వెంటిలేటర్లు ఎక్కడికి వెళ్లాయి.. వాటిని ఎప్పుడు, ఎవరు, ఎలా తీసుకెళ్లారు.. కంపెనీ వాళ్లు వచ్చి చెప్పే వరకు సిబ్బంది ఏం చేస్తున్నారు అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకముందు ఈ ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండేది. కాలేజీ వచ్చిన తర్వాత ఆసుపత్రిని డీఎంఈ పరిధిలోకి మార్చారు. ఈ మార్పు జరిగిన సమయంలోనే రెండు వెంటిలేటర్లు కనిపించకుండా పోయాయని గుర్తించారు. వెంటిలేటర్లు మాయం కావడానికి కారణమైన వారి గురించి విచారిస్తున్నారు. పూర్తి స్థాయిలో విచారించి వెంటిలేటర్లు తీసుకెళ్లిన వారిని పట్టుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.వెంటిలేటర్లతో పాటుగా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు కూడా మాయమయ్యాయా అనే అనుమానాలు వస్తున్నాయి. కరోనా సమయంలో చాలా స్వచ్ఛంద సంస్థలు, అమెరికాకు చెందిన తానా, నాటా వంటి సంస్థల వాళ్లు ఖమ్మం ఆసుపత్రికి చాలా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు ఇచ్చారు. ఒక సంస్థ రూ.2 కోట్ల విలువైన 250 మెషీన్లు ఇచ్చింది. వాటిని ఆసుపత్రిలో, ఇంటి దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న పేషెంట్లకు కూడా ఇచ్చారు.

# 1857 సిపాయిల తిరుగుబాటులో ఆంగ్లేయులకు ఎదురు తిరిగిన మొదటి సిపాయి మన మంగళ్ పాండే -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్రం కావాలని కలలుకన్న మహనీయుడు అతడు. అతడి పేరు వింటేనే బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన భారతదేశ సింహస్వప్నం. బహుశా ఈ తరం యువకులకు మంగల్ పాండే గురించి అంతగా తెలువకపోవచ్చు కానీ దేశ మొదటి స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలి పులిల పోరాడిన ధీరుడు. మంగల్ పాండే 19 జులై 1827న ఉత్తరప్ర దేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. 1857- 58 మధ్య కాలంలో ఉత్త ర, మధ్య భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సిపాయిల తిరుగుబాటు జరిగింది. భారత చరిత్రకారులు ఈ తిరుగుబాటును ప్రథమ స్వతంత్ర్య సంగ్రామంగా భావిస్తారు.




దశాబ్దాలుగా భారతీయ సిపాయి లకి బ్రిటిష్ అధికారులకీ మధ్యగల జాతీయ, సాంస్కృతిక, సామాజిక వైరుధ్యాలు తిరుగుబాట్లకి దారితీశాయి. బ్రిటిష్ వారికి భారత పాలకులైన మొగలులు, పీష్వాల పట్ల నిర్లక్ష్య వైఖరి లాంటి రాజకీయ కారణాల వల్ల భారతీయులు బ్రిటిష్ పాలనను వ్యతిరేకించారు. డౌహల్సి ప్రవేశపెట్టిన రాజ్యసంక్ర మణ సిద్ధాంతం లాంటివి ప్రజాగ్రహానికి కారణమ య్యాయి. ఈనేపథ్యంలో బ్రిటిష్ వారు సిపాయిలను ఇబ్బందులకు గురిచేశారు. దాని ఫలితంగా 1857 మార్చ్ నెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన సైనికుడు మంగల్ పాండే బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి, అతని సహాయకుడిని గాయపరచాడు. దానికి సార్జెంట్.. మంగల్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను ఆజ్ఞాపించాడు. అతను కూడా జమిం దార్ ఆజ్ఞను తిరస్కరించాడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగల్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని ఏప్రిల్ 7న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో ఝాన్సీరాణి, నానాసాహెబ్ లాంటి ధీరులు కూడా స్వతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. పాండేకు గౌరవార్థం అప్పటి ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.

## విజయవాడలో కారు బీభత్సం?. విద్యార్థినులకు గాయాలు

విజయవాడ

విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ముందు వెళ్తున్న రెండు కార్లను ఢీకొట్టగా.. పక్కనే ఉన్న విద్యార్థినులపై కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో నలుగురు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## పొలంలో రైతుపై ఎలుగుబంటి దాడి

మడకశిర

మండల పరిధిలోని గా.రాయపురం గ్రామంలో రైతు బూత్ రాజు తన పొలంలోకి పొలం పనులు నిమిత్తం చూసుకొని ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో బూత్ రాజు పై ఎలుగుబంటి దాడి చేసిందని ఆ గ్రామ ప్రజలు తెలిపారు, 108 వాహనం ద్వారా మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు బూత్ రాజుకు ఎలుగుబంటి దాడి చేసిందని విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బూత్ రాజును పరమర్శించి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు, మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం

## అడవి నుండి తప్పిపోయి ఊరిలోకి వచ్చిన వన్య ప్రాణి జింక

కడప

మైదుకూరు మున్సిపాలిటీ బద్వేల్ రోడ్డు సబ్ స్టేషన్ సమీపంలో కుక్కల దాడిలో జింక్ గాయపడింది. కుక్కల బారి నుండి జింకను స్థానికులు కాపాడారు. ఘటనలో జింకకు గాయాలు అయ్యాయి. తరువాత ఫారెస్టు అధికారులు వచ్చారు. వారి సూచన మేరకు గాయపడిన జింకకు ప్రథమ చికిత్స చేసిన తరువాత జింకను స్వాధీనం చేసుకుని తీసుకెళ్ళారు.

==============================లీలీలీ

# ఉత్తమ జిల్లాల్లో జనగామ జిల్లాకు చోటు

వరంగల్, జూలై 18,

దేశంలోనే 50 ఉత్తమ జిల్లాల్లో జనగామ జిల్లాకు చోటు దక్కించుకుంది. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి ఈ జాబితాలోకి ఎక్కిన ఏకైక జిల్లా కూడా జనగామ మాత్రమే కావడం విశేషం. జనగామ జిల్లాకు దక్కిన ఈ ఘనత వెనుక ఉన్న కలెక్టర్‌పై ఇప్పుడు ప్రశంసల జల్లు కురుస్తోంది. జనగామ జిల్లా కలెక్టర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని.. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి సూచించడం గమనార్హం. ఇంతకీ జాతీయ స్థాయిలో జనగామ జిల్లాకు దక్కిన గౌరవం ఏంటి. ఏ విషయంలో జనగామ జిల్లా.. దేశంలోనే పేరు తెచ్చుకుంది. దాని వెనుక కలెక్టర్ పాత్ర ఏంటి అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.'సదువు చారెడు.. బలపాలు దోసెడు' అనే సామెత మనం తరచూ వింటూనే ఉంటాం. అంటే చదివిన చదువు వల్ల వచ్చే జ్ఞానం కంటే అందుకు ఖర్చు పెట్టే డబ్బులే ఎక్కువ అని అర్థం. ప్రస్తుత సమాజంలో చదువుల సంగతి అలానే తయారైంది. యూనిఫామ్, బ్యాగు, పుస్తకాలు, షూ, టై, బెల్ట్ అన్నీ వేసుకున్న టిప్ టాప్‌గా తయారై.. ఆటోలు, బస్సుల్లో స్కూలుకు వెళ్తు?న్న పిల్లలు.. చదువు వరకు వచ్చేసరికి మాత్రం అ, ఆలు.. ం, ః, అ, ఆ లు చెప్పడానికి కూడా కష్టపడుతున్నారు. ఇక పైతరగతులకు వెళ్లినా కనీస నాలెడ్జ్ లేకుండా ఏదో 'మమ' అంటూ నెట్టుకొస్తున్నారు. ఏటా వేలకు వేలు ఫీజు కట్టడం మాత్రమే కాకుండా.. ప్రాజెక్టులు, ఇతర ఖర్చులు అంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ప్రైవేటు స్కూళ్లు లాగేస్తున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. సరే ఎంతైనా ఖర్చు పెట్టి పిల్లల్ని చదివిద్దామంటే వారికి సరైన చదువు రావడం లేదు. ప్రైవేటు స్కూళ్ల దందాతో చదువు సంగతి పక్కన పెడితే.. తల్లిదండ్రుల జేబులు గుల్ల అవుతున్నాయి. ఇలాంటి తరుణంలో కేంద్రం చేపట్టిన ఓ సర్వేలో తెలుగు రాష్ట్రాల నుంచి ఒకే జిల్లా ఎంపికైంది.కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా అనేక సర్వేలు నిర్వహిస్తూ ఉంటాయి. రకరకాల అంశాలపై సర్వేలు చేయించి.. అందులో ప్రతిభ కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, గ్రామాలకు అవార్డులు అందిస్తూ ఉంటాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఒక సర్వేలో జనగామ జిల్లా కు చోటు దక్కింది. జాతీయ స్థాయిలో జనగామ జిల్లాకు ఒక గొప్ప ఘనత దక్కింది. విద్యార్థుల్లో నేర్చుకునే సామర్థ్యం (అభ్యసన సామర్థ్యం) ఆధారంగా దేశవ్యాప్తంగా ఉత్తమంగా నిలిచిన తొలి 50 జిల్లాలను ఎంపిక చేయగా.. అందులో జనగామ జిల్లా కూడా ఉండటం విశేషం. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఈ టాప్-50లో చోటు దక్కించుకున్న ఒకే ఒక్క జిల్లాగా జనగామ నిలిచింది. అయితే ఈ ఘనతకు ప్రధాన కారణం.. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అని సంబంధిత అధికారులు వెల్లడించారు. జనగామ జిల్లా సాధించిన ఘనతపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కలెక్టర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.దేశంలోని అందరు విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్యను అందించాలి అనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. అయితే ఏ తరగతి విద్యార్థులు.. ఆ తరగతికి సంబంధించిన పూర్తి విషయాలు నేర్చుకోవాలి. కానీ విద్యార్థులు అలా నేర్చుకోవడం లేదని గుర్తించిన కేంద్రం.. పిల్లల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే గత కొన్నేళ్లుగా.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (పీఆర్ఎస్) పేరుతో ఒక సర్వేను నిర్వహిస్తోంది. తాజాగా 2024 ఏడాదికి గానూ దేశవ్యాప్తంగా నిర్వహించిన పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్‌లో జనగామ జిల్లా ఎంపికైంది. అయితే రాష్ట్రం పరంగా చూస్తే మాత్రం తెలంగాణ కాస్త వెనకబడింది. తరగతికి తగిన అభ్యసన సామర్థ్యాల్లో తెలంగాణ.. 3, 6వ తరగతుల్లో 26వ స్థానం.. 9వ తరగతిలో 17వ స్థానంలో నిలిచింది.దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లలోని స్టూడెంట్స్‌కు గతేడాది డిసెంబర్ 4వ తేదీన పరీక్షలు నిర్వహించారు. మొత్తంగా 781 జిల్లాల నుంచి విద్యార్థులు ఈ సర్వేలో పాలు పంచుకున్నారు. ఆ పరీక్ష ఫలితాలను ఇటీవలే కేంద్ర విద్యాశాఖ విడుదల చేసింది. ఇందులో దేశంలోని అత్యుత్తమ 50 జిల్లాలను 3, 6, 9 తరగతుల వారీగా సెలెక్ట్ చేసింది. 3వ తరగతిలో 16వ స్థానంలో నిలిచిన జనగామ జిల్లా.. 6వ తరగతిలో 35వ స్థానం, 9వ తరగతిలో 33వ స్థానాన్ని దక్కించుకుని.. దేశంలోని ఉత్తమ 50 జిల్లాల్లో ఒక జిల్లాగా ఘనత సాధించింది. ఇక దక్షిణ భారత రాష్ట్రాల్లో కేరళలోని కొన్ని జిల్లాలు మినహా.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఉన్న ఏ ఒక్క జిల్లా కూడా ఈ 50 ఉత్తమ జిల్లాల్లో లేకపోవడం గమనార్హం.ఇక అభ్యసన సామర్థ్యాల్లో జాతీయ స్థాయిలో ఈ ఘనత సాధించడం వెనుక జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా కృషి ఎంతో ఉంది. 6 నెలల పాటు జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసిన కలెక్టర్.. స్వయంగా వాటిని పర్యవేక్షించి.. చివరికి ఫలితం సాధించారు.గతేడాది జూన్‌లో అకడమిక్ ఇయర్ మొదలైనప్పటి నుంచే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలపై కలెక్టర్ రిజ్వాన్ బాషా బాగా ఫోకస్ పెట్టారు. టీచర్లకు ట్రైనింగ్ ఇచ్చి.. ప్రశ్నలను తయారు చేయించారు. సర్వేపై స్పెషల్ క్లాసులు పెట్టి.. జిల్లా రిసోర్స్‌పర్సన్లతో ప్రత్యేక మెటీరియల్‌ను రూపొందించారు. సీనియర్ హెడ్‌మాస్టర్లు, జిల్లా రిసోర్స్‌పర్సన్లతో కమిటీలను ఏర్పాటు చేసి.. స్కూళ్లకు వెళ్లి మోడల్ ఎగ్జామ్స్ నిర్వహించారు. గూగుల్ మీట్ ద్వారా స్టూడెంట్స్‌తో కలెక్టర్ మాట్లాడారు. నవంబరు 15వ తేదీ నుంచి అన్ని స్కూళ్లలో స్పెషల్ స్టడీ అవర్ నిర్వహించి.. మొత్తంగా 25 రకాల కార్యక్రమాలు జరిపి చివరికి లక్ష్యాన్ని చేధించారు.జనగామ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టకముందు.. రిజ్వాన్ బాషా 2020లో ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. 2017లో అభ్యసన సామర్థ్యాల్లో చిట్టచివరి స్థానంలో ఉన్న ఆదిలాబాద్.. 2021 సర్వే కోసం చేపట్టిన కొన్ని చర్యలతో గణనీయమైన అభివృద్ధి సాధించింది. ఆ తర్వాత జనగామ జిల్లాకు వచ్చిన రిజ్వాన్ బాషా.. ఆదిలాబాద్‌లో చేపట్టిన కార్యక్రమాలను ఇక్కడ కూడా అమలు చేయడంతో.. ఈ విజయం సాధ్యమైంది. పిల్లలకు అవగాహన కల్పించడమే కాకుండా.. టీచర్లలోనూ చైతన్యం తెచ్చి.. విభిన్నమైన ప్రశ్నలు తయారు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నను ఎలా మార్చి ఇచ్చినా.. సరైన జవాబు రాసేలా విద్యార్థులను తీర్చిదిద్దినట్లు చెప్పారు. దాని ఫలితమే జనగామ ఉత్తమ జిల్లాగా నిలిచేలా చేసిందని.. పదో తరగతిలోనూ జనగామ జిల్లా తెలంగాణలో రెండో స్థానంలో నిలిచిందని వెల్లడించారు.జనగామ జిల్లా సాధించిన ఘనతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల్లో దేశంలోని 50 అత్యుత్తమ జిల్లాల్లో తెలంగాణ నుంచి జనగామ చోటు సంపాదించడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా.. అధికార యంత్రాంగం పనిచేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. ఈ విజయానికి కారణమైన కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జనగామ విజయం మిగతా జిల్లాల కలెక్టర్లకు స్ఫూర్తి కావాలని ఆశిస్తున్నానని సీఎం పేర్కొన్నారు.కలెక్టర్ రిజ్వాన్ బాషా లాగే మిగిలిన అధికారులు కూడా స్కూళ్లు, కాలేజీలపై కొంచెం ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అందుకు తగిన కార్యక్రమాలను చేపడితే విద్యార్థులు మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తారు అని చెప్పడానికి జనగామ సాధించిన విజయమే ఒక ఉదాహరణ.

# 6 కోట్లతో బీట్ రోడ్ పనులకు ప్రారంభం.

## రామగుండం ఎమ్మెల్యే.ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని ధ్యేయంగా చేసుకుని నిరంతరంగా సేవలందిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్.

గోదావరిఖని :

రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సింగరేణి నిధుల నుండి రూ. 6 కోట్లు మంజూరు చేయించుకొని, వాటి ద్వారా జీఎం ఆఫీస్ నుండి మెయిన్ చౌరస్తా వరకు, పోలీస్ స్టేషన్ నుండి 5 ఇంక్లైన్ వరకు బిటుమిన్ రోడ్ (బిటి రోడ్) అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కొబ్బరికాయ కొట్టి పనులకు శుభారంభం చేశారు. ఈ రోడ్డుపనులు పూర్తి అయితే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో కష్టాలు పడుతున్న ప్రజలకు ఇది గొప్ప ఊరట కలిగించనుంది.ఈ కార్యక్రమంలో ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ సింగరేణి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ"ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి అన్ని వేదికలపై పోరాడుతాను. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడం నా ముఖ్య లక్ష్యం. ఈ రోడ్డు ప్రాజెక్టు ద్వారా ప్రజలకు నాణ్యమైన రవాణా సదుపాయం లభించబోతుంది. ఇదే విధంగా ప్రజల అభ్యున్నతి కోసం నా ప్రయత్నాలు కొనసాగుతాయి." అని పేర్కొన్నారు.సింగరేణి నిధుల వినియోగంలో పారదర్శకత, ప్రజా ప్రయోజనాన్ని ముందుండి ఆలోచించడం, అభివృద్ధి ప్రాధాన్యత, ఇవన్నీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నాయకత్వ లక్షణాలను ప్రతిబింబిస్తున్నాయి.ఈ రోడ్ పనులు పూర్తి అయిన తర్వాత ఆ ప్రాంత ప్రజలకు దినసరి రవాణా, వాణిజ్య, విద్యా, ఆరోగ్య సేవలు మరింత సులభతరం కానున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## బోనాల పండుగ. కరీంనగర్ కొత్తపల్లి రూలర్

శారద విద్యానికేతన పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాడం మాసంలో జరుపుకునే బోనాల పండుగకు మీ కుటుంబ సభ్యులకు ఆనందాలు ,విజయాలు, సుఖసంతోషాలు ,ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ఇవ్వాలని, అమ్మవారి దయ మీపై ఎల్లవేళలా ఉండాలని అలాగే మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలుఅమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే.బోనాల వేడుకలు గనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొనడం జరిగింది. భోగ మునిందర్ లింగ మూర్తి సత్యనారాయణ శ్వేత పావని అజయ్ సునిల్ తదితరులు పాల్గొన్నారు

## పోడు రైతులపై ఫారెస్ట్ దాడులు

ఖమ్మం

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన పోడు రైతులకు ఫారెస్ట్ అధికారులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ గ్రామానికి చెందిన 60 మంది రైతులు హక్కు పత్రాలు ఉన్న పోడు భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు..2020 సంవత్సరంలో రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని ఈ భూమి స్థానంలో మరొకచోట ఇస్తామని హామీ ఇచ్చి రైతులు సాగు చేసుకుంటున్న భూములో మొక్కలు నాటడం ప్రారంభించారు.. రైతులకు ఫారెస్ట్ అధికారులు మరొకచోట భూమి కేటాయించకపోవడంతో ఫారెస్ట్ అధికారులు రైతుల పోడు భూముల్లో నాటిన మొక్కలను తొలగించడం ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం గత కొన్ని రోజులుగా కొనసాగుతుంది. ఫారెస్ట్ అధికారులు భూమిని స్వాధీనం చేసుకుంటారని రైతులు ఆ భూముల వద్దనే డేరాలు వేసుకొని కాపలా ఉంటున్నారు. ఫారెస్ట్ అధికారులు ఆ డేరాలను కూడా తొలగించే క్రమంలో ఫారెస్ట్ అధికారులకు రైతులకు మధ్యన ఘర్షణ చోటు చేసుకుంది. అయితే ఈ ఘర్షణలో మహిళా రైతుల పై అధికారులు దాడి చేసి కొట్టారు. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సీఎం కుమారుడి నివాసంలో ఈడీ సోదాలు

ఛత్తీస్ ఘడ్

మాజీ సీఎం భూపేష్ భగేల్ కుమారుడు చైతన్య భగేల్ నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు జరిపారు. లిక్కర్ స్కామ్ కేసులో భాగంగా సోదాలు జరిగాయి. ప్రతినెలా రూ.2,161 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. మద్యం సిండికేట్ ద్వారా వసూళ్లు చేసినట్టు గుర్తించారు. రూ.205 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ స్వాధీనంచేసుకుంది.

## గంగాపురిలో బోరుబావి వేయించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు -హర్షం వ్యక్తం చేస్తున్న గంగాపురి గ్రామస్తులు

మంథనిమంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురి గ్రామంలో గల పంచ పాండవుల దేవాలయ అవసరాలకు, ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం బోరుబావి వేయించారు. గంగాపురి గ్రామ ప్రజల కోరిక మేరకు ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేయడంతో బోరు నిర్మాణం జరిగింది. గ్రామస్తుల వినతి మేరకు బోరు వేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు నాలుగో వార్డ్ గంగాపురి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. బోరు నిర్మాణంతో త్రాగునీటి కొరత తీరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంథని పట్టణంలో మూడు బోర్లు మంజూరు కాగా అందులో ఒకటి గంగాపురి పంచ పాండవుల దేవాలయం వద్ద వేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నామని సుగుణ, కొండ చంద్రయ్య , బాణాల స్వామి, ఎరుకల రమేష్ బాబు, పోరాండ్ల రంజిత్, కొండ రవి, బండారి మహేందర్, పుల్లె లక్ష్మి,మెరుగు రాజశేఖర్, తాటి నాగేంద్ర బాబు, అడిచెర్ల సత్తయ్య, దాసరి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన స్థానిక సౌస్థల రాజకీయ అలజడి

నర్సంపేట రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సౌస్థల షెడ్యూల్ వెలుపరుచునున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ అలజడి మొదలైంది.పార్టీల వారీగా కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు.మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తు,మెజారిటీగా స్థానాలు కైవసం చేసునుకునేందుకు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఒకరిపై ఒక్కరు విమర్శలు చేసుకుంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 31జెడ్ పి లు,556 జెడ్ పి టి సి స్థానాలు,556 ఎం పి పి స్థానాలు,5773 ఎం పి టి సి స్థానాలు,12778 గ్రామపంచాయతీలు,112694 వార్డు సభ్యుల స్థానాలు ఖరారు చేయగా అందులో వరంగల్ జిల్లాలో జిల్లా చైర్మన్ 1,జెడ్ పి టి సి లు 11,ఎం పి పి లు 11ఎం పి టి సి లు 130,జి పి లు 317,వార్డ్ లు 2754 ఉన్నాయి.జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరనలు ఉపందుకున్నాయి.కాంగ్రెస్,బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు నూతన మండల కమిటీలను ఎన్నుకున్నారు.మండలాల వారీగా కార్యకర్తలను సమాయాత్తం చేస్తూ ఎవరికివారు పార్టీ బలోపేతం కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానిక సౌస్థల్లో మెజారిటీ సీట్లు సాధించాలంటే 6 గ్యారంటీల మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ఇచ్చిన హామీలు అమలు కాలేదనే ప్రచారం ముందుకు తీసుకు పోవాలనే లక్ష్యంతో కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.అధికార కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించు కోవాలనే లక్ష్యంగా,10 సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండి నిరుపేద ప్రజలకు ఒక్క ఇళ్లు కట్టించ లేదనే ప్రచారం ప్రజల్లో కి తీసుకు వెళ్లడంతో పాటు రాష్ట్రాన్ని అప్పుల ఉభిలోకి తీసుకు వెళ్లిందనే ప్రచారం చేయాలని,మేనిపెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటిల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత కరంటు,5 వందలకు గ్యాసు,రైతులకు 5 వందల బోనస్ రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు,రాజీవ్ యువవికాసం,అమలు చేయబోయే మహాలక్ష్మి పథకాలను ప్రజల్లో కి తీసుకు పోవడంతో పాటు అర్హులైన నిరుపేదలకు ఉచిత సన్నాబియ్యం పంపిణి కార్యక్రమం జోరుగా ప్రచారం చేసి మెజారిటీ స్థానాలు సాధించు కోవాలని చూస్తున్నట్లు సమాచారం.అదేవిదంగా బిజెపి స్థానిక సౌస్థల్లో కొంత మేరకు మెజారిటి సాధించుకోవాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలనే విదంగా కార్యకర్తలకు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం.వామాపక్షాల విషయానికి వస్తే ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటారా స్వాతంత్రంగా పోటీకి దిగుతారా అనేది వేచి చూడాల్సిందే

## ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయండి: పోకల వెంకటేశ్వర్లు



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 18:వానాకాలం సీజన్ ప్రారంభమై నెల రోజులవుతున్నదని,రైతులు నార్లు పోసుకొని నాట్లకు సిద్ధంగా ఉన్నారని, అనేక మంది రైతులు డైరెక్ట్ ఎద పద్ధతి లో వడ్లు చల్లుకొని 20రోజులు అయితున్నదని చాలా మంది రైతులు డ్రమ్ సీడ్ లాగారని,వారందరూ తడికట్టుకోవడానికి నీళ్లు లేక సాగర్ నీటి కోసం ఎదురు చూస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన శుక్రవారం గరిడేపల్లి మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో మాట్లాడుతూ,శ్రీశైలం సాగర్ ప్రాజెక్టులో సరిపోను నీళ్లు ఉండి కూడా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని,ఇది రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ఎన్నడూ లేని విధంగా శ్రీశైలం ప్రాజెక్టు నిండు కుండలా ఉండి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కూడా అందాజ 558 అడుగుల నీరు వచ్చిన తర్వాత కూడా,వ్యవసాయానికి నీళ్లని ఇవ్వటానికి మీనమేషాలు లెక్కించటం సరికాదని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి సాగర్ ఎడమ కాలవ ద్వారా పాలేరు జలాశయాన్ని నింపుకొని ఖమ్మం జిల్లా మంత్రులు పాలేరు ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తే, సాగర్ ప్రాజెక్టు కు సమీపంలో ఉన్న మేజర్లకు నీటిని విడుదల చేయకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు గౌరవ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని,వెంటనే నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని అన్ని మేజర్లకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి అప్పయ్య రైతు సంఘం నాయకులు కుందూరు వెంకటరెడ్డి అంబటి వెంక రెడ్డి,పోకల ఆంజనేయులు,పంగ గోవిందు, బక్కయ్య,ఈదయ్య,నందిపాటి కాశయ్య,ముండ్ల కోటయ్య,కర్నె సైదిరెడ్డి, అంబటి గోవింద్ రెడ్డి, కేతిరెడ్డి సంజీవరెడ్డి, బందు రామయ్య, దైద ఏసు పాదం, మాతంగి ఎంకన్న, కొమ్ము ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ.. కిక్కు..

మంచిర్యాల (క్రైం, జూలై17): ఈత, తాటి చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా కల్తీ కల్లును ) సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లా కేంద్రంలో చెట్లు తక్కు వగా ఉన్నా కల్లు ఎక్కువగా సరఫరా అవుతోంది. చెట్ల నుంచి వచ్చే కల్లు తక్కువగా ఉంటే ఆ కల్లును పదిం తలు చేసి సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. కిక్ ఎక్కించే మత్తుపదార్థాలు కలిపి ప్రజల ఆరోగ్యం తో చెలగాటుమాడుతున్నారు. కల్తీబారిన పడి అనేక కుటుంబాలు చితికి పోతున్నాయి. లేని రోగాలను కొని తెచ్చుకొని ఆర్థికంగా దెబ్బతింటున్నారు.

మంచిర్యాల మున్సిపాలిటి పరిధిలో ఒక కల్లు డిపోలో పది కౌంటర్లు ఉన్నాయి. దీనిలో టీసీఎస్ పరిధిలో కల్లు దుకాణాలు నాలుగు ఉన్నాయి. మంచి ర్యాల రంగపేట, హమాలీవాడలో ఒకటి, నస్పూర్ మండలంలో సంఘ మల్లయ్యపల్లె, శ్రీరాంపూర్ పరిధిలో పోలీసుస్టేషన్ సమీపంలో రెం డు లైసెన్స్ లేకున్నా కల్లు దుకాణాలు నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మంచిర్యాల పట్టణం కాలేజీ రోడ్డులో కల్లు కంపౌండ్ నిర్వహిస్తున్నారు. దీనికి 30 కిలోమీటర్ల పరిధిలో ఈత, తాటి కల్లును సేకరించి ఆయా కౌం టర్లకు వాహనం ద్వారా సీసాల ద్వారా సరఫరా చేస్తుంటారు. రోజుకు సుమారు వంద పెట్టెల కల్లును విక్రయి స్తున్నారు. ఒక్క రోజు కల్లు ద్వారా 30వేల నుంచి 40వేల వరకు అమ్ముతుంటారు.

## తహసిల్దార్ ను కలిసిన తెదేపనేతలు

బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠం మండల తహసిల్దార్ కే .కార్తీక్ గురువారం నూతన తహసిల్దార్ బాధ్యతలు చేపట్టారు .ఈ సందర్భంగా శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నపల్లి సుబ్బారెడ్డి ,సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎల్లటూరు సాంబశివరెడ్డి ,తెలుగుదేశం మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సార్ శ్రీనివాస రెడ్డి ,పూజా శివయ్య ,మలినేని రామయ్య, ఇటుకల ప్రసాదు, బండి సుబ్బయ్య, వీరయ్య , సన్నపురి శీను, పత్తి సురేష్ గుప్తా ఇతర నాయకులు కార్యకర్తలు వేరువేరుగా తహసిల్దార్ ను కలిసి శాలువా కప్పి పూలమాలను వేసి స్వాగతించారు. అంతకు ముందు మండల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నపల్లి సుబ్బారెడ్డి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతుల సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు సమస్యలను పూర్తి చేయాలని తహసిల్దార్ కోరినట్లు వారు తెలిపారు.

# భారతం పంచమ వేదం,భగవద్గీత జీవన ప్రబోధం

### ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చౌదూరి నరసింహారావు






హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, జూలై 18:సనాతన హైందవ ధర్మం లో శ్రీ వేదవ్యాస మహర్షి చే చెప్పబడిన అష్టాదశ పురాణములు ఒక ఎత్తైతే, శ్రీమన్మహాభారతం మరొక ఎత్తు అని, భారతం పంచమ వేదంగా ప్రసిద్ధికెక్కిందని, మానవ జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు చక్కని పరిష్కార మార్గాలను సూచించిన శ్రీమద్ భగవద్గీత జీవన ప్రబోధం గాను, జీవన గీత గాను, ఖ్యాతినొందిందని, భగవద్గీత ఉన్నందు వల్లనే మహాభారతానికి పంచమ వేదంగా ఖ్యాతి కలిగిందని, అంతటి మహత్తరమైన గీతను పెద్దలు, పిల్లలు అందరూ కలిసి కనీసం ప్రతిరోజు ఐదు శ్లోకాలనైనా సామూహికంగా గీతా పారాయణం చేయాలని, మనిషి తలరాతను మార్చగలిగే శక్తివంతమైన తరుణోపాయం కేవలం భగవద్గీతకు మాత్రమే ఉందని, అందుకే బాలబాలికలకు ప్రాథమిక స్థాయిలో పాఠ్యాంశ పుస్తకాల్లో గీతా శ్లోకాలను బోధించాలని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చౌదూరి నరసింహారావు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ లిబర్టీ రోడ్డులో వేంచేసియున్న సుప్రసిద్ధమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార పరిషత్ వారు ఈ నెల 16, 17 తేదీల్లో మహాభారతం భగవద్గీతల పై బ్రహ్మశ్రీ చౌదూరి నరసింహారావు ధార్మిక ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ చౌదూరి నరసింహారావు 16న మహాభారతంపై, 17న భగవద్గీత పై అనర్గళంగా ప్రసంగించారు. వారు తమ ప్రసంగంలో యువతను దృష్టిలో ఉంచుకొని మహాభారతం, భగవద్గీత లు నేటి యువత వ్యక్తిత్వ వికాసానికి ఎలా దోహదపడగలవో.. భారతంలోని పలు అంశాలను, భగవద్గీతలోని అనేక శ్లోకాలను ఉదహరిస్తూ భీష్మ యుధిష్టిర పాత్రలను ప్రస్తావిస్తూ.. యువతలో వ్యక్తిత్వ వికాసానికి మనోధైర్యాన్ని కలిగించేందుకు భగవద్గీతను నిత్యం పారాయణ చేయలని ఉద్భోధిస్తూ... తమ ప్రసంగాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ టి. హరినాథ్ పర్యవేక్షించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత, రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీ రఘు సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చక్కని ప్రవచనం చేసిన ప్రవచనకర్త శ్రీ చౌదూరి నరసింహారావుకు ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి. హరినాథ్ స్వామివారి దివ్య ప్రసాదంతో సత్కరించారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 18: నిర్మల్ రూరల్ మండలం రాణాపూర్ గ్రామం నుండి గంగాపూర్ తండా వరకు రూ 2.40 (రెండు కోట్ల నలభై లక్షలు) తో ఆర్ అండ్ బి.బిటి రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్నాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి. సత్యనారాయణ గౌడ్, నాయకులు జమాల్, సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు అనిల్, నరేందర్, వెంకట్ రావు, సుభాష్, మోహన్, లాలు రామ్, నెహ్రూ, అంబాజీ, శ్రావణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలి : జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 18: ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ ప్రతిరోజూ పాఠశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని ఐ ఐ ఐ టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానోపాధ్యాయులు ఎఫ్ ఆర్ ఎస్,యూనిఫారం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఎల్ ఐ పీ తప్పనిసరిగా ఆన్లైన్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు.

ఐ ఎఫ్ పీ ప్యానెల్స్ వినియోగించాలని, విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ పెట్టీ ఉన్నత ఫలితాలు సాధించాలని ఆయన ఆదేశించారు. వన మహోత్సవం లో భాగంగ మొక్కలు నాటారు. నాటి మొక్కలు పరిరక్షించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిత సెంటర్ లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, మున్సిపల్ కమీషనర్ రాజేందర్, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే హెచ్ -143 జిల్లా నూతన కార్యవర్గం

జగిత్యాల,జులై 18:

:టియూడబ్ల్యూజే హెచ్ 143 జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు.శుక్రవారం జిల్లా లోని కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్,కోశాధికారిగా కటుకం రాజేష్,ఉపాధ్యక్షులుగా కాటుకం నాగారాజు,నేరెళ్ల సుభాష్, కనుక సంజీవ్, కల్వకొట చంద్ర ప్రకాష్,సహాయ కార్యదర్శులుగాయండీ సాజీద్ అలీ,గంట శ్రీనివాస్,నోముల నర్శింహారెడ్డి ఎండీ హైమద్, ప్రచార కార్యదర్శులుగా రుద్ర రాంప్రసాద్, శికారి గోపి, సంయుక్త కార్యదర్శులు గా నాంద్యాడపు శ్రీనివాస్,బెజ్జారపు నవీన్,అర్గనైజింగ్ సెక్రెటరీలుగా తోకల పవన్,గాంధారీ రాజేంధర్సామల్ల శ్రీనివాస్,బొద్దురి సతీష్, కార్యవర్గ సభ్యులుగా జిల్లా శ్రీనివాస్,అడేపు ఆశోక్,వేముల పరంధాంలు,ఎండీ ఫిరోజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శికారి రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లు నూతన కార్యవర్గాన్ని అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు యూనియన్ బలోపేతానికి తమవంతు కృషి చేస్తారని తెలిపారు.


## అంతర్జాతీయ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి ఎన్నిక, భారత్‌కు భారీ విజయం.

**- ప్రధాని మోదీది చాణక్య దౌత్యం. ప్రపంచ వేదికపై బ్రిటన్ ఓటమి.**

**- ప్రధాని మోదీజీ ప్రపంచవ్యాప్తంగా సంబంధాలను ఎలా నిర్మించుకున్నారో చెప్పడానికి ఇది గొప్ప ఉదాహరణ.**

న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, జూలై 18: అంతర్జాతీయ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దల్వీర్ భండారీ ఎన్నికయ్యారు.

భారతదేశానికి చెందిన జస్టిస్ దల్వీర్ సింగ్ బ్రిటన్‌కు చెందిన జస్టిస్ క్రిస్టోఫర్ గ్రీన్‌వుడ్‌ను ఓడించి 193 ఓట్లకు



(ప్రతి దేశం నుండి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) 183 ఓట్లు సాధించారు.టైటిల్ పై బ్రిటన్ 71 ఏళ్ల గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాడు.

దీన్ని సాధించేందుకు ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత 6 నెలలుగా తీవ్రంగా శ్రమిస్తున్నాయి! మొత్తం 193 దేశాల ప్రతినిధులను సంప్రదించి సులువుగా గెలుస్తామన్న బ్రిటీష్ అభ్యర్థిపై భారత్ వైఖరిని వివరించడం చాలా కష్టమైన పని.పదకొండవ రౌండ్ ఓటింగ్‌లో, జస్టిస్ దల్వీర్ భండారీ జనరల్ అసెంబ్లీలో 193 ఓట్లకు 183 మరియు %ఖచీ% భద్రతా మండలిలో 15 ఓట్లకు 15 వచ్చాయి.

జస్టిస్ దల్వీర్ భండారీ 9 ఏళ్లపాటు ఈ హోదాలో కొనసాగుతారు. ఈ 183 దేశాలు భారతదేశానికి ఓటేశాయి మరియు ఏ ఒక్కటీ "అంధ మోడీ భక్తులు" కాదు! వారందరూ ఆలోచనాత్మకంగా ఉంటారు మరియు మనకు స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల తర్వాత మన ప్రధాని మోదీజీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలతో ఎంత మర్యాద, గౌరవం మరియు సత్సంబంధాలను ఏర్పరచుకున్నారో చెప్పడానికి ఇది గొప్ప ఉదాహరణ.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జూలై 18:నిర్మల్ జిల్లా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహుకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అంతకుముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

బ్రహ్మంగారిమఠం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సూచనలతో మండలంలోని కేశవాపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కరపత్రాలను అందజేసి ఒక సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగారు. ఈ సందర్భంగా కొందరు ప్రజలు మాకు తల్లికి వందనం డబ్బులు పడలేదని వారి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి తల్లికి వందనం డబ్బులు పడేలాగా చేస్తామని తెలిపారు.

## ప్రతి అడుగు ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి వైపు, ప్రజల సౌకర్యం కోసం నిరంతరం శ్రమ.





రంగారెడ్డి జిల్లా, జూలై 18 (భారత శక్తి ప్రతినిధి):అభివృద్ధే లక్ష్యంగా మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయశ్రీ కాలనీలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీలోని గల్లీ గల్లీ తిరుగుతూ, స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా పాదయాత్ర చేస్తూ వారు ఎదుర్కొంటున్న నిత్యజీవన సమస్యలపై విన్నవింపులు స్వీకరించి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..

త్వరలోనే కాలనీ కమిటీ హాల్ మీద యోగ షెడ్ వేయడం జరుగుతుందని ప్రాధాన్యతతో చేపట్టాల్సిన సి సి రోడ్ల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్, కాలనీలో రోడ్డుకు ఎన్ క్రోచ్ అయిన రాంపులు తొలగింపు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తానని వారికి తెలిపారు.కాలనీ సంక్షేమ సంఘం ఒక మంచి ఆలోచనతో కాలనీలో ఖాళీగా ఉన్న ప్లాట్ లలో చెత్త వెయ్యకుండా బ్యానర్ ఆకర్షణీయంగా ఉందని డివిజన్లో మిగతా కాలనీ వాళ్లు ఆదర్శంగా తీసుకొని ఇటువంటి బ్యానర్లు చేపట్టి చెత్త నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి , రాజేష్, జంగయ్య యాదవ్, మధుసూదన్ రెడ్డి, నర్సింహరెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మాచారి, సతీష్, లింగస్వామి యాదవ్, యాది రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, రుద్ర రెడ్డి, మహేందర్ రెడ్డి, విష్ణుమూర్తి, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజు, ఐలయ్య, బాలకోటి, శ్రీనివాన్ పాల్గొన్నారు.

## ఏపుగా ఎదిగిన పిచ్చి మొక్కలు పారిశుద్ధ పనుల జాడేది





ములుగు జిల్లా ప్రతినిధి, జులై 18 (భారత శక్తి) : జిల్లా కేంద్రంలోని పలు కాలనీలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా ఎదిగాయి, అయినప్పటికీ పారిశుద్ధ పనుల జాడేదని పలు కాలనీవాసులు వాపోతున్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఆదర్శనగర్ కాలనీ రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా ఎదిగాయి, దీంతోపాటు ఖాళీ స్థలాలలో వర్షపు నీరు నిలిచి మురుగు వాసనతో కాలనీ కంపు కొడుతుంది. వర్షాకాలం కావడం వల్ల ఈ కాలనీలోని రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ సిస్టం లేకపోవడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచి పోతున్నాయి. దీంతో ఆ నీరు ఎటు పోక మురుగుగా మారి మురుగు నీటిలో ఈగలు దోమలు ఏర్పడే అవకాశం ఉందని, ఆ దోమలు గుడ్లు పెట్టి వాటి అభివృద్ధి కాకముందే అధికారులు తగిన చర్యలు తీసుకొని అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలను శుభ్రం చేసి మా ఆరోగ్యాన్ని కాపాడాలని సంబంధిత అధికారులను ఆదర్శనగర్ కాలనీవాసులు వేడుకుంటున్నారు. ములుగు మునిసిపాలిటీ అయినందుకు తాము ఎంతగానో మురిసిపోయామని, కాలనీలోని డ్రైనేజీ సిస్టం కానీ నిలిచిన మురుగునీరును ఏపుగా ఎదిగిన పిచ్చి మొక్కలను పారిశుద్ధ పనులతో పరిశుభ్రం చేస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నామని అన్నారు. గతంలో పలు కాలనీలో ఉన్న ఇబ్బందులకు, సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వారు పేర్కొన్నారు. వర్షాల వల్ల ఏర్పడే సమస్యలకు మునిసిపాలిటీ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఇప్పటివరకు కూడా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

# నేటి బాలల క్షేమమే, రేపటి భారత సంక్షేమం

**("సాహిత్య కళా విభూషణ"స్వర్ణ నంది పురస్కార గ్రహీత చౌడూరి నరసింహారావు పత్రికారచయిత, సామాజిక విశ్లేషకులు)**

హైదరాబాద్, జూలై 18: మన దేశంలో బాల కార్మిక వ్యవస్థ ఇంకా కొనసాగుతూ ఉండడం సభ్య సమాజానికి తలవంపేనని సుప్రీంకోర్టు వివిధ సందర్భాల్లో వ్యాఖ్యానించింది. ఆ దుర్వ్య వస్థ నిర్మూలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం మార్గ నిర్దేశాలనూ సూచించింది. భారత రాజ్యాంగంలోని 24వ అధికరణ ప్రకారం బాల కార్మిక వ్యవస్థను జాతి ముఖచిత్రం నుంచి తుడిచి పెట్టాలని ఆదేశించింది. బడికి వెళ్లే వయసులో పిల్లలను పనిలో పెట్టి వారి బాల్యాన్ని హరించకుండా నిషేధిస్తూ దేశంలో కర్మాగారాల చట్టం వంటి ఎన్నో శాసనాలను ఉన్నాయి. ప్రత్యేకించి బాలలకు ఉపాధి చట్టం 1938, బాల కార్మిక నిరోధక నిషేధిత చట్టం 1986 వంటివి అమలులో ఉన్నాయి. కానీ ఇప్పటికీ బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. కేవలం భవన నిర్మాణ పనుల్లోనే కాకుండా, శివకాశి వంటి చోట్ల అతి ప్రమాదకరమైన పేలుడు పదార్థాలతో కూడిన బాణాసంచా తయారీ పరిశ్రమల్లోనూ, అలాగే రసాయనిక పరిశ్రమల్లోనూ బాల కార్మికులు వేల సంఖ్యలో పనిచేస్తున్నారు. లక్షల పేద కుటుంబాలకు పిల్లలే పెట్టుబడిగా మారడం మహా విషాదం! ఇది ఎంతో ప్రమాదకరమైన పరిణామం!

పేదరికాన్ని అడ్డం పెట్టుకుని...

కొన్ని వర్గాల వారు పేదరికాన్ని అడ్డం పెట్టుకొని పిల్లల శ్రమశక్తిని అతి చౌకగా దోచుకుంటున్నారు. బాల కార్మిక చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ముఖ్యమైన మార్పులు చేసింది. ప్రమాదకరం కాని కుటుంబ వ్యాపారాలు, కుటుంబ వృత్తుల్లో 14 ఏళ్లలోపు పిల్లలతో పని చేయించుకోవడానికి అనుమతినిచ్చింది. వినోద పరిశ్రమల్లోనూ, క్రీడా కార్యక్రమాల్లోనూ వారితో పని చేయించుకోవడానికి వెసులుబాటును కల్పించింది. బాల కార్మిక (నిషేధ, నియంత్రణ) చట్టానికి చేసిన సవరణలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదమూ తెలిపింది. వ్యవసాయం, హస్తకళలు వంటి రంగాల్లో పిల్లలు తమ తల్లిదండ్రులకు సహకరిస్తారని, ఆ వృత్తిలోని మెళుకువలు పిల్లలు నేర్చుకుంటారని వివరించింది. దేశంలోని సామాజిక నిర్మాణం సామాజిక ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కొన్ని మినహాయింపులు ఇచ్చినట్లు ప్రభుత్వం స్పష్టీకరించింది. ప్రమాదకరం కాని కుటుంబ వ్యాపారాలు, టీవీ సీరియళ్లు, చలనచిత్రాలు, ప్రకటనలు, సర్కస్ మినహా ఇతర క్రీడల్లో మాత్రమే పిల్లలతో పని చేయించుకోవచ్చని వెల్లడించింది. అయితే పాఠశాలల పని వేళలు ముగిసిన తర్వాతే పని చేయించుకోవాలని నిబంధన విధించింది. ప్రమాదకరమైన పనుల్లో 14 నుంచి18 ఏళ్ల వయసున్న వారిని నియమించుకోరాదని హెచ్చరించింది. చట్టాన్ని ఉల్లంఘించిన తల్లిదండ్రులకు, సంరక్షకులకు గతంలో సంస్థ యజమానితో సమానంగా శిక్షలు ఉండేవి. తాజా సవరణల ప్రకారం మొదటి సారి తప్పు చేస్తే తల్లిదండ్రులు సంరక్షకులకు శిక్ష పడదు. రెండోసారి, ఆపైన పాల్పడే ఉల్లంఘనలకు గరిష్టంగా పదివేల రూపాయల జరిమానా విధిస్తారు. మొదటిసారి ఉల్లంఘనకు పాల్పడేవారికీ ఆరునెలల నుంచి రెండేళ్ల వరకు జైలు,20వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తారు. రెండోసారి ఉల్లంఘిస్తే 6 నుండి 24 నెలలు, 12 లేదా 36 నెలల దాకా జైలు శిక్ష విధిస్తారు. గతంలో 18 వృత్తులు 65 ప్రక్రియలోని 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలోకి తీసుకోవడాన్ని నిషేధించారు. తాజా చట్టం ప్రకారం అన్ని వృత్తుల్లోనూ, ప్రక్రియలోనూ 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలోకి తీసుకోవడాన్ని నిషేధించారు. కొత్త చట్టాన్ని ఉల్లంఘించిన వారిని అరెస్టు చేయవచ్చు. అయితే చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే అనేకసార్లు విస్మరించడం, అతిక్రమించడం తీవ్ర పరిణామం. బాలలతో వెట్టి చాకిరి నిర్మూలన, పునరావాస కల్పన కోసం ప్రభుత్వాలు కృషిని ఇంకా తీవ్రంగా చేయాలి. కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ ముస్కాన్' పేరిట చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ ప్రక్రియ కొంత మంచి ఫలితం ఇచ్చింది. చట్ట నిబంధనలతో పాటు పౌర సమాజంలోనూ మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

::హింసకు, నిర్లక్ష్యానికి బలౌతున్న బాల కార్మికులు::

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) రూపొందించిన చట్టాన్ని భారత్ తో సహా అనేక దేశాలు సమ్మతించి సంతకాలు కూడా చేశాయి. కేంద్రం కొత్త చట్టంలో ప్రమాదకర పనుల జాబితాను 83 నుంచి 31 కుదించడం ఆందోళన కలిగించే విషయం. బాల కార్మిక వ్యవస్థ మూలాలకు చికిత్స చేయాలని 'గురుపాద స్వామి కమిషన్' దశాబ్దాల క్రితమే ప్రభుత్వాలకు సిఫార్సు చేసింది. బాల కార్మిక వ్యవస్థ దేశంలో తీవ్ర సామాజిక సమస్యగా పరిణమించింది. బాలల హక్కుల ఉల్లంఘనకు మారుపేరుగా మారింది. పిల్లల మనుగడ, అభివృద్ధి, విద్యా, విశ్రాంతి, ఆటపాటలు, తగిన జీవన ప్రమాణాలు, శారీరక, మానసిక అభివృద్ధి, జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం వంటివి కొరవడుతున్నాయి. బాల కార్మికులు హింసకు, నిర్లక్ష్యానికి గురవుతుండటం చూస్తే మనసు కలిచి వేస్తుంది. 2001 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 5 నుంచి 14 ఏళ్ల మధ్య వయస్సున్న పిల్లలు 25.1 కోట్లుగా ఉంది. ఆ సంఖ్య దేశంలో మొత్తంగా 24.6% గా నమోదయింది. బాలలు పనులు చేయడానికి ఆర్థికపరంగానే కాకుండా, మానవ హక్కుల సమస్యలుగా పరిగణించాలి. లైంగిక దోపిడీ, భిక్షాటన, స్మగ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాల్లోనూ బాలలను వినియోగిస్తూ ఉండడం చూస్తుంటే గుండెల్ని పిండేస్తుంది.

:: తల్లిదండ్రుల్లో అవగాహన కలిగించాలి ::

ఉత్తర్ ప్రదేశ్ లో అత్యధికంగా 15శాతం బాల కార్మికులు ఉండగా, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వారి సంఖ్య 10.8 శాతం. దేశంలోని మొత్తం బాల కార్మికుల్లో 53శాతం. ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బంగ్లా రాష్ట్రాల్లో 20 శాతం గా నమోదయింది. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర పనుల్లోనూ పిల్లలు మగ్గిపోతున్నారు. జాతీయ నమూనా సర్వే ప్రకారం పట్టణాల్లో 97 లక్షలు, గ్రామాల్లో కోటి 20 లక్షలకు పైగా పిల్లలు కాయకష్టం చేస్తున్నారు. పేదలు వెనుకబడిన వర్గాల కుటుంబాలకు చెందిన పిల్లలు ఎక్కువగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని నివేదిక స్పష్టం చేసింది. విద్యకు దూరమైన పిల్లలందరినీ బాల కార్మికులుగా గుర్తించి బడిలో చెర్పించాలని పలు స్వచ్ఛంద సంస్థలు, కమిషన్లు, సామాజిక కార్యకర్తలు, పరిశోధకులు ఎన్నో ఏళ్లుగా సూచిస్తున్నారు. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని నిర్దుష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాలల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. తల్లిదండ్రుల్లో అవగాహనను పెంచేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం బాధ్యతగా ప్రచార ఉద్యమం చేపట్టాలి. ఇప్పటికే కృషి సాగిస్తున్న వారిని గుర్తించి మరింత ప్రోత్సహించాలి. బాలల కోసం పనిచేస్తున్న ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించాలి. బాల్యానికి రక్షణ, సంరక్షణ కలిగిస్తూ.. సామాజిక బాధ్యతగా భావిస్తూ.. నేటి బాలల క్షేమంతో రేపటి భారతదేశాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశలో ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు కృషి చేయాలి.

## కామారెడ్డి పట్టణంలో వివిధ డిపార్ట్మెంట్స్ పనులను పర్యవేక్షించిన : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 18: శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా కామారెడ్డి పట్టణంలో పర్యటించి వివిధ డిపార్ట్మెంట్స్ యొక్క పనులను పర్యవేక్షించినారు. ముందుగా కామారెడ్డి పట్టణంలో అమృత్ పథకంలో భాగంగా నిర్మాణం చేయబడుతున్న పైపు లైన్ పనులను కళాభారతి వద్ద సంబంధిత పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్, మెగా సంస్థ వారితో కలిసి పర్యవేక్షించి పనులను వేగవంతంగా చేయవలసినదిగా ఆదేశించినారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నీటి లైన్ ను ఏర్పాటు చేయవలసిందిగా తెలిపారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద గల డ్రైనేజీ పూడిక తీయు కార్యక్రమాన్ని పరిశీలించి కూడిక నుండి తీసిన వ్యర్థాన్ని వెంటనే అక్కడి నుండి తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించినారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ సిబ్బంది హాజరు మరియు విద్యార్థుల హాజరు పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఈవో, ఎంఈఓ,మున్సిపల్ కమిషనర్ తదితరులు



పాల్గొన్నారు.

## ఇవాళ మనసుకు చాలా సంతృప్తిగా ఉంది: సీఎం చంద్రబాబు

### -హంద్రీ నీవా నీళ్లు విడుదల చేసిన సీఎం చంద్రబాబు




తిరుపతి జిల్లా ప్రతి నిధి/నంద్యాల, జూలై 18(భారత శక్తి):- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు హంద్రీ-నీవా సుజల శ్రావంతి (%ఎచీూా%) ఫేజ్-1 కాలువల నీటిని విడుదల చేశారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద రెండు మోటార్లను ఆన్ చేసి, శ్రీశైలం బ్యాక్‌వాటర్స్ నుంచి కృష్ణా నది జలాలను రాయలసీమ జిల్లాలకు తరలించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామనాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి తదితరులు పాల్గొన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో హర్షం వ్యక్తం చేశారు."మనసుకు చాలా సంతోషంగా, సంతృప్తిగా ఉంది. రాయలసీమ ప్రాంతానికి నీళ్లిచ్చి రైతన్నలకు మంచి చేసే కార్యక్రమంలో కలిగే సంతోషం ఎప్పుడూ ప్రత్యేకమే. రాయలసీమకు జీవనాడి హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు శరవేగంగా చేశాం. మొదటి ఫేజ్ పూర్తి చేసి మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటిని విడుదల చేశాం. హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచడం వల్ల సీమ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుంది. రికార్డు స్థాయిలో ఈ పనులు పూర్తి చేయడంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికీ అభినందనలు, ధన్యవాదాలు. ఇదే స్ఫూర్తితో త్వరలోనే ఫేజ్ 2 పనులు పూర్తి చేద్దాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీటిని అందించే ప్రాజెక్టును పూర్తి చేస్తాం. నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సంపద సృష్టికి మూలమైన జలాన్ని ప్రతి ఎకరాకు అందిచాలనే సంకల్పాన్ని అందరి దీవెనలతో సహకారంతో నేరవేరుస్తాం. రైతన్నల సాగునీటి కష్టాలు తీర్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాం" అని వివరించారు.హంద్రీ-నీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు పూర్తయ్యాయి, దీంతో కాలువ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది.

ఈ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమలోని తాగునీటి, సాగునీటి కష్టాలను తీర్చడానికి 40 టీఎంసీలకు పైగా నీరు అందుబాటులో ఉంది. ఈ నీరు నంద్యాల జిల్లా మల్యాల నుంచి అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్ వరకు తరలిస్తారు. గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఈ లక్ష్యం సాధ్యమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్ట్ కోసం రూ.3,890 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. వంద రోజుల్లోనే ఈ పనులను పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం, రాయలసీమ ప్రజల నీటి నిరీక్షణను ముగించింది. ఈ ప్రాజెక్ట్ రాయలసీమలో సాగు, తాగునీటి సమస్యలను కొంతవరకు పరిష్కరిస్తుందని, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని సీఎం వ్యాఖ్యానించారు. దీని ద్వారా రాయలసీమలోని గొల్లపల్లి, మరాల, చెర్లోపల్లి రిజర్వాయర్లు నిండనున్నాయి. అలాగే, జీడిపల్లి నీటిని పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు తరలించేందుకు 15 రోజుల పాటు నీటిని విడుదల చేయనున్నారు. రాయలసీమలో నీటి సమృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 18:నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 175 లక్షలతో రైల్వే స్టేషన్ దగ్గర్లో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు మూలస్తంభాలు.

జగిత్యాల ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యం కల వ్యవస్థ జర్నలిజం రంగం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.యు.డబ్ల్యు జె(ఐజేయు)ఎన్నికల్లో విజేతలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి బెంజెక్కి సంపూర్ణ చారి,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ,హైదర్ అలీ,సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్,కోరేపు రాజ్ కుమార్,చింత నరేశ్,టిన్యూస్ మనోజ్,మహిళాజర్నలిస్టు సాకేత తదితరులను సన్మానించి వారి సేవలను హరి అశోక్ కుమార్ కొనియాడారు.హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని,జర్నలిస్టులకు ఆరోగ్యపథకాన్ని ప్రవేశ పెట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని,చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy